కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 1, నవంబర్ 2023 16 పేజీలు

## ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించాలి




2లో...

# మహిళ ఓటర్లపై ప్రధాన పార్టీల దృష్టి

2లో..

- మూడు నియోజకవర్గాలలో 23,3,36 మహిళ ఓట్లు అధికం
- మహిళలను మచ్చిక చేసుకోవడానికి వ్యూహాలు
- కుల సంఘాలకు అనేక హామీలు
- మద్దతు ఇస్తే భూమితో పాటు సంఘ భవనాన్ని నిర్మిస్తాం
- ఓట్లు పొందడానికి ఎత్తుకు పైఎత్తులు
- అనేక హామీలు ఇస్తున్న ప్రధాన పార్టీలు
- గ్రామాలలో మొదలైన ఎన్నికల వేడి



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ఈ అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు వారి వారి గెలుపు కోసం మహిళ సంఘాలను, కుల సంఘాలను మచ్చిక చేసుకోని ఓట్లు పొంది గెలువడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి మూడు నియోజక వర్గాలు ఉన్నాయి. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్, బిజెపి అభ్యర్థిగా వైద్యురాలు బోగ శ్రావణిలు కాగా, కోరుట్ల అభ్యర్థులుగా బిజెపి అభ్యర్థిగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, కాంగ్రెస్ జువ్వాడి నర్సింగారావు, బిఆర్ఎస్ అభ్యర్థిగా వైద్యులు కల్వకుంట్ల సంజయ్, అలాగే ధర్మపురి అభ్యర్థులుగా కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, బిజెపి అభ్యర్థిగా ఎస్ కుమార్‌లు ఆయా పార్టీల టిక్కెట్లు పొంది ప్రచారాలు మొదలు పెట్టినారు.

## విధి నిర్వహణలో ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



2లో...

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రభాతవార్త: విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన నిష్పక్షపాతంగా బాధ్యతయుతంగా వ్యవహరించినప్పుడే ఆ పనికి సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం భారతదేశ ప్రథమ హోం శాఖ మంత్రి సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతిని పురసన్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ సమైక్యతా దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని ఏక్త దినోత్సవ ప్రతిజ్ఞను వివిధ శాఖల అధికారులతో కలిసి చేశారు.

## మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

2లో...

- నవంబర్ 15లోగా ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్లలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రగుడు జంక్షన్, మొదటి, రెండవ బైపాస్‌లను పరిశీలించారు.

## దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని జిల్లా ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

# మహిళ ఓటర్లపై ప్రధాన పార్టీలు దృష్టి

మొదటి పేజి తరువాయి..

కాగా వీరు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ రాక ముందే ఒక దఫా ఆయా నియోజక వర్గలలో ప్రచారాలు నిర్వహించి ఆయా పార్టీల మెనిఫెస్టోలోని హమీలు ఇచ్చినారు. కాగా జగిత్యాల నియోజక వర్గంలో 2, 26,635 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1, 09, 300, మహిళలు 1, 17, 315 మంది ఉన్నారు. 20 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కాగా జగిత్యాల నియోజక వర్గంలో మహిళలు 8015 మంది ఎక్కువగా ఉన్నారు. అలాగే కొరుట్ల నియోజక వర్గంలో 2,36,726, మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,13,030, మహిళలు 1,23,692, మంది ఉన్నారు. 4 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కాగా కొరుట్ల నియోజక వర్గంలో మహిళ ఓటర్లు 10,662 మంది ఎక్కువగా ఉన్నారు. ధర్మపురి నియోజక వర్గంలో 2,24,591, మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,09,963,, మహిళలు 1,14,622, మంది ఉన్నారు. 6 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కాగా ధర్మపురి నియోజక వర్గంలో మహిళ ఓటర్లు 4659 మంది ఎక్కువగా ఉన్నారు. దీంతో ఈ మూడు నియోజక వర్గాలలో మొత్తం ఓటర్లు 6,87, 952, మంది ఉండగా అందులో పురుషులు 3,32,293, మహిళలు 3,55,629, ట్రాన్స్ జెండర్లు 30 మంది ఉన్నారు. కాగా మహిళ ఓటర్లు మొత్తం 23,3,36 మంది ఎక్కువగా ఉండడంతో ప్రధాన పార్టీల నాయకులు వీరిపై దృష్టి పెట్టినట్లు సమాచారం. దీంతో ప్రధాన పార్టీల నాయకులు మున్సిల్ తో పాటు ప్రతి గ్రామంలో మహిళ సంఘాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహిళలను మచ్చిగా చేసుకొని వారి ఓట్లు పొందడానికి పన్నాగాలు వేస్తున్నట్లు సమాచారం. కాగా కొన్ని గ్రామాలలో బతుకమ్మ పండుగ రోజున మహిళలకు 1000 రూపాయాలు అందజేసినట్లు సమాచారం. దీంతో ఇప్పటి నుంటే పట్టణాలలో, గ్రామాలలో మహిళ సంఘాలు ఎన్ని ఉన్నాయి. ఎంత మంది మహిలలు సభ్యులుగా ఉన్నారు. అనే వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఈ మూడు నియోజక వర్గాలలోని పట్టణాలు, గ్రామాలలో కుల సంఘాల పెద్ద మనుషులను కలిసి మాకు మద్దతు ఇస్తే మీకు భూమితో పాటు భవన నిర్మానాన్ని చేసి ఇస్తామని హమీలు ఇవ్వడం, కొన్ని గ్రామాలలో సంఘ భవణాలు ఉంటు వారికి పంక్షన్ హల్స్ కట్టిస్తామని హమీలు గుప్పిస్తున్నారు. చేసేది లేక పార్టీల కండువాలు కప్పుకుంటున్నారు. మరో రెండు రోజుల తరువాత మరో పార్టీ నాయకులు వచ్చి మాకు మద్దతు ఇస్తు మీకు, మి కులానికి ఎద్దైన ఇస్తమని తెలుపడంతో ఏపార్టీ వారు ఎక్కువ మొత్తంలో వాగ్దానాలు చేస్తున్న వారికి మద్దతు ఇస్తున్నట్లు సమాచారం. ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాలలో భాగంగా వారి వారి కుటుంబ సభ్యులు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. సంజయ్ కుమార్ సతీమణి రాదిక ప్రతి రోజు వార్డులలో మహిళ కౌన్సిలర్లతో కలిసి ప్రచారాలు చేస్తుంది. అలాగే జీవన్ రెడ్డి, తమ్ముడు దేవెందర్ రెడ్డి సతీమణి విజయ లక్ష్మి, జీవన్ రెడ్డి కుమారుల సతీమనులు తీవ్రస్థాయిలో ప్రచారాలు చేస్తున్నారు. అంతే కాకుండా అభ్యర్థులు వారి కులాల వారిని మచ్చిగా చేసుకొని ఈ సారి మన కులానికి టికెట్ వచ్చింది అందుకే నాకు మద్దతు ఇవ్వాలి అని అభ్యర్థులు మొదట కులాల వారిగా విభజించి కులస్తుల ఓట్లు పొందటానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు జీవన్ రెడ్డి సుమారు 10 సార్లు ఎమ్మెల్యేగా పోటి చేసిన అనుభవం, ఎన్నికలలో ఎత్తుకు పై ఎత్తు వేసి ముందుకు సాగుతుండగా, వైద్యులు సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా ఇది మూడవ సారి పోటి చేస్తున్న అనుభవం ఉండగా, బిజెపి అభ్యర్థి బోగ శ్రావణి ఎమ్మెల్యేగా పోటి మొదటి సారి చేస్తుండగా ఈ ముగ్గురు ఒకరి కంటే ఒకరు ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఏది ఏమైన ఎన్నికలు సుమారు ఇంకో నెల రోజులు గడువు ఉన్నప్పటికి ప్రధాన పార్టీల అభ్యర్థులు మాత్రం ఒక నిమిషం వృదా చేయకుండా పట్టణాలు, గ్రామాలలో ఇంటింట తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.కాగా అభ్యర్థులు ఓటు వేయమని ఓటర్ల ఇంటింటికి తిరుగుతుండగా ఓటర్లు మాత్రం మీకే ఓటు వేస్తామని తెలుపుతున్నారు కాని ఎలాంటి హమీలు ఇవ్వక పోవడంతో అభ్యర్థులు మాత్రం ఓటర్లు ఎవరికి ఓటు వేస్తారో తెలియని పరిస్థితి ఉన్నదని అభ్యర్థులు సందిగ్ద పరిస్థితులలో ఉన్నారు.

# విధి నిర్వహణలో ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన ఉద్యోగిగా విధులను నిర్వహించే క్రమంలో ఎదురయ్యే ఒడిదుడుకులనేవి సర్వసాధారణమైన విషయమని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అప్పుడే ఆ పనికి సరైన గుర్తింపు, న్యాయం చేకూరుతుందని తెలిపారు. చేసే ప్రతి పనిని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల విధులను సమిష్టి కృషితో విజయవంతం చేసి జిల్లాకు మంచిపేరును తీసుకువద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి..

**- రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలి**

**- జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో,పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.మంగళవారం రోజున ఐడిఓసిలోని మీటింగ్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణకు భారత ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని,కమీషన్ ప్రకటించిన నేపథ్యంలో మాడల్ కోడ్ అమల్లోకి రావడం జరిగిందని అన్నారు.వచ్చే నెల 3వ తేదినా నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని,నవంబర్ 10వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందని.నవంబర్ 13న నామినేషన్ల పరిశీలన,నవంబర్ 15 వరకు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది అని తెలిపారు.నవంబర్ 30న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గత అక్టోబర్ 4న ప్రకటించబడిన రెండవ ఎస్ఎస్ఆర్ జాబితా ప్రకారం జిల్లాలోని కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాలలో 6,87,952 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.ఓటరు జాబితాలో ఓటరు నమోదు చేసుకోవడానికి ఈనెల 31తో ముగిసిపోతుందని తెలిపారు.తొలగించబడిన ఓటర్ల వివరాలను మదర్‌రోల్‌లో డిలీషన్ అని గుర్తించడం జరుగుతుందని తెలిపారు.అట్టి జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఉచితంగాను ఇతర పార్టీల వారికి జాబితాల కోసం నిర్ణీత డబ్బు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులను ఆయా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ ప్రక్రియ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు, దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో కొన్ని పోలింగ్ కేంద్రాల లోకేషన్లు మార్చడం జరిగిందని,అట్టి వివరాలను రాజకీయ పార్టీల వారికి అందించడం జరిగిందని,ఆయా పార్టీల వారు సంబంధిత ఓటర్లకు తెలియపరిచి సహకరించాలని కోరారు.జిల్లాలో అక్రమ మద్యం రవాణా అరికట్టడంతో పాటు బెల్టు షాపులను మూసివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అక్రమ రవాణా,ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం,ఇతర వివరాలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఇతర ప్రాంతాల నుండి నగదు,మద్యం రవాణా జరుగకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని,నిరంతర పర్యవేక్షణకు సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాలను,ప్రత్యేక బ్యాంకు ఖాతాను ప్రారంభించి తెలియజేయవలసి ఉంటుందని,ప్రతి ఖర్చును రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు.ఓటర్లు ఓటు వేసే సమయంలో పోలింగ్ కేంద్రానికి ఓటర్ స్లిప్‌తోపాటు ఎపిక్ కార్డు లేదా కమీషన్ గుర్తించిన 12 ఫోటో గుర్తింపుల కార్డులలో ఏదైనా ఒకదాన్ని వెంట తీసుకోని రావాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా పంపిణీ,స్వీకరణ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈవియంల కమీషనింగ్ ఆయా నియోజకవర్గాల్లో చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందని,రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు,పోలీసులకు సహకరించాలని కోరారు.ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలోపు ఎలాంటి గుంపులుగా ఉండకుండా కేవలం ఓటు వేసేందుకు ఓటర్లు క్యూలో ఉండాలని తెలిపారు.అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి వెంట కమీషన్ ఆదేశాల ప్రకారం ఇతరులను అనుమతించడం జరుగుతుందని సూచన ప్రాయంగా తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన బిల్లులు,రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని అన్నారు.ప్రతి ఒక్క అభ్యర్థి ఖర్చుల వివరాలు షాడో రిజిష్టర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు డిజిటల్ లావాదేవిలను నిర్వహించాలని సూచించారు.అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం.టోల్‌ఫ్రీ యంసియంసి కేంద్రాలను,సి విజిల్,సోషల్ మీడియా,తదితర విభాగాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపిస్తూ వివరించారు.ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్లు పి.తిరుపతి,సుధీర్,నోడల్ ఆఫీసర్లు,రఘువరన్,భీమ్ కుమార్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



మొక్కల సంరక్షణపై

# ప్రత్యేక దృష్టి సారించాలి



మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు డిసెంబర్ మొదటి వారంలో పూర్తి అయ్యేలా త్వరిగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెండవ బైపాస్ రోడ్డులోని స్ట్రీట్‌లైట్స్, మొదటి, రెండవ బైపాస్ రోడ్లలో అవెన్యూ, మీడియాన్ ప్లాంటేషన్ సరిగా జరిగేలా మొక్కలకు ప్రతిరోజు నీరు అందేలా చేయాలని కలుపును పూర్తిగా తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 15లోగా రెండు బైపాస్‌లలో పిచ్చి మొక్కలను తొలగించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఈఈ సూర్యప్రకాష్, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ మీర్జా పాసత్ అలీ బేగ్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారీ, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

**రెండో రోజు శిక్షణ కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**


సిరిసిల్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న రెండోరోజు శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులది కీలకపాత్ర అని ఎన్నికల నిబంధనలను కూలంకషంగా చదివి పోలింగ్ సజావుగా జరిగేలా చూడాలని పిఓ, ఎపిఓలకు జిల్లా కలెక్టర్ సూచించారు.

# దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

మొదటి పేజి తరువాయి..

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హోం మంత్రి సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31న ప్రతి ఏటా నిర్వహించుకుంటామని తెలిపారు. దేశ ప్రజలలో మనమంతా భారతీయులమ మనో భావనను సుస్థిరం చేసిన మహనీయుడు అని, సర్దార్ వల్లాభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావి తరాలు ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయ సాధన దిశగా కృషి చేసిన, దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతామని, దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటు నందిస్తామని కలెక్టర్ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులున్నారు.



# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం

## ఏఐసీసీ అధికార ప్రతినిధి డోలి శర్మ

ఎలిగేడు,ప్రభాతవార్త :



నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఏఐసిసి అధికార ప్రతినిధి డోలి శర్మ టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని విజ్జన స్వగృహములో ఎలిగేడు మండలానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ నాయ కులు నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు తంగళ్ళపల్లి రాయదాసు, సుందరగిరి సంతోష్, సుందరగిరి అంజయ్య, సత్యనారాయణ,కంది రాజేశం, సంతోష్, శ్రీనివాస్,హోళల వెంకటేశం, సందీప్, రాజమల్లు, లక్ష్మణ్, నరేందర్, సాగర్, దిలీపులు, జూలపల్లి మం డలం వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పర్లపెల్లి రవి,వార్డు సభ్యులు పుట్ట గంగయ్య, వార్డు సభ్యుడు కోత్తపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుల్తానాబాద్, నారాయణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,టిఆర్ఎస్ యూత్ గ్రామశాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,వార్డు సభ్యులు టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో ఏఐసిసి అధికార ప్రతినిధి డోలి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడుల సామ రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీఎస్పీకి ఓట్లు వేసి దాసరి ఉషను గెలిపించండి

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంపెల్లి బాబు అన్నారు.మంగళవారం ఎలిగేడు మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధిపై మ్యానిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మారం సతీష్‌యాదవ్,ఉపాధ్యక్షుడు బాసంపల్లి నగేష్,మహిళా మండల కన్వీనర్ బూస శారద,బివిపి నియోజకవర్గ కన్వీనర్ ఇరువురాల సాగర్,సెక్టార్ అధ్యక్షుడు బొమ్మ ఓం ప్రకాష్,కురుమ చంద్రమౌళిలు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీద పురస్కారం అందుకున్న కృష్ణవేణి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం రాయపేట గ్రామానికి చెందిన పరిపెల్లి కృష్ణవేణి డాటర్ ఆఫ్ శ్రీనివాసరెడ్డి వనజల కుమార్తె మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో ఎంఎస్సీ పిహెచ్ఇలో టాపర్ విద్యార్థిని గవర్నర్ తమిళసై చేతుల మీదుగా గోల్డ్ మెడల్ పురస్కారాన్ని అందుకున్నారు. పరిపెల్లి కృష్ణవేణి,ఎంఎస్సీ అప్లైడ్ మైక్రో బయాలజీలో మొదటి స్థానానికి బంగారు పథకాన్ని అందుకున్నారు.

## పదవీ విరమణ సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పని చేస్తూ మంగళవారం సీనియర్ ఆయా కె.రాజకుమారీ, స్వీపర్ ఎం.తవితమ్మ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారికి ఘన సన్మానం చేశారు. పదవీ విరమణ పొందిన వారికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ అడ్మిన్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్‌కుమార్, డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (స్పెషలిస్ట్) బి.అంబికా, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ (స్పెషలిస్ట్) ఎన్.సుమన్, సీనియర్ పర్సన్ ఆఫీసర్ జి.హనుమంత రావు, సీనియర్ టెక్నీషియన్ ఎస్.యాదవ రెడ్డి, ఇన్‌చార్జి మేట్రన్ ఎం.వినోద ఎంజెలినా తదితరులున్నారు.

## ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులుగా రేశవేని కేశవులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) జిల్లా ఉపా ధ్యక్షునిగా యైటిం క్లయిన్‌కాలనీ సీనియర్ నాయకులు రేశవేని కేశవులు నియమితులయ్యారు. ఈ మేరకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలలో రామగుండం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి సహకారంతో యూ నియన్ జాతీయ ప్రధాన కార్య దర్శి బి.జనక్ ప్రసాద్, జిల్లా ప్రెసిడెంట్ వడ్డెపల్లి దాసు నియమించారు. ఈ మేరకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఆయన నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఆర్జీ 2 ఏరియా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ సమస్యల పట్ల, అలాగే ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్ సమస్యలపై తన సాయశక్తుల కృషి చేస్తానని రేశవేని కేశవులు అన్నారు.

## భారీ ర్యాలీ నిర్వహించిన బిఎస్‌పి అభ్యర్థి అంబటి నరేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పట్టణంలో రామగుండం నియోజక వర్గ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి నరేష్ యాదవ్ తన పార్టీ శ్రేణులతో మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. దొరల పాలనలతో తెలంగాణ ప్రజలకు న్యాయం జరగదని, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి అయితే బడుగు, బలహీన వర్గాలతోపాటు అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీ అధినేత ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తనపై నమ్మకంతో రామగుండం టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో డప్పుచప్పుళ్లతో ఆర్భాటంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి బహుజన వాదాన్ని బలపరచాలని కోరారు. అనంతరం పట్టణ చౌరస్తాలోని తెలంగాణ రాష్ట్ర సాధన అమరవీరుల స్థూపానికి ఆయన నివాళి అర్పించారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన ఉత్తరి అంజయ్య అన్న ఉత్తూరి రాములు ఇటీవల మరణించగా,గుండారపు శ్రీనివాస్,గుండె పోటుతో మరణించగా బిఆర్ఎస్ నాయకులు అఖిల్ తల్లి మరణించగా సయ్యద్ నభి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్,శివకేసరి బాబు,పద్మావతిపవన్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,తిరుపతి,పిన్ను, ముజీబ్,మోయిజ్,అప్సర్,ఇర్షాద్‌తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారుడికి జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ సిఐ టి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన నేతకాని రామక్రిష్ణను మంగళ వారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్గ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు తెలి పారు. కాగా జడ్జి అతనికి మూడు రోజుల జైలు శిక్ష విధించారని సిఐ తెలిపారు.

## రాష్ట్రీయ ఏకతా దివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్రీయ ఏకతా దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్ చిత్ర పటానికి మున్సిపల్ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ సమైక్యత, సమ గ్రత పరిరక్షణకు తమవంతు సహకారం అందిస్తామని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ చిన్నారావు, డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ రావు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ రాజేశ్వర్ రావు, సూపరింటెండెంట్ మనోహర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాం, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులున్నారు.

## శ్రీధర్‌బాబు గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మంథని శాసన సభ్యుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపు కోసం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, జిడి నగర్ సర్పంచ్ సూర సమ్మయ్య ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు. జిడినగర్, కన్నాల, బామ్లానాయక్ తండా, రాణాపూర్ గ్రామాల్లో సూర సమ్మయ్య ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, మరోసారి శ్రీధర్‌బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ సూర సమ్మయ్య ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గెలిస్తేఅ ందజేసే సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. జిడి నగర్ సర్పంచ్‌గా, కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షునిగా తనకున్న పరిచయాలతో ఈ నాలుగు గ్రామాల్లో సూర సమ్మయ్య తన ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతి రోజూ సాయంత్రం వేళల్లో, మధ్యాహ్నం వేలల్లో ఈ ప్రచారాన్ని సాగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలవుతాయంటూ భరోసా కల్పించారు. శ్రీధర్‌బాబును మరోసారి గెలిపిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, కొత్తగా ఏర్పడే ప్రభుత్వం శ్రీధర్‌బాబు కీలకమైన స్థానంలో ఉంటారని సూర సమ్మయ్య తమ ప్రచారంలో పేర్కొంటున్నారు.

# కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల, ప్రభాతవార్త



ఈ శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని కావేరి గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు చెబుతున్న మాటలు నమ్మవద్దని, ఈ ఎన్నికల్లో సైతం దొంగ హామీలతో ముందుకు వస్తున్నారన్నారు. 15సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమి లేదని, గతంలో మాజీ మంత్రి జువ్వాడి నర్సింగరావు చేసిన అభివృద్ధి కనబడుతుందన్నారు. దళిత బంధును కేవలం బీఆర్ఎస్ నాయకులకే ఇచ్చుకున్నారని, వారి వద్ద నుండి సైతం 30శాతం కమీషనర్ తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రజలకు 6 గ్యారెంటీలు ఇస్తుందని, ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన నిలువాలన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీరు తాగేవారు బీఆర్ఎస్ ఓటువేయాలని, తాగని వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, ప్రజల వద్ద పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేసి పథకాల పేర అవే డబ్బులు తిరిగి ఇస్తుందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ హయంలో కోరుట్లలో సుమారు 4వేల 5వందల మంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలు ఇచ్చామని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 15ఏళ్లలో కేవలం 80ఇళ్లే ఇచ్చారని విమర్శించారు. తాము గెలిచిన 6నెలల్లోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని, ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరీ చేసి పేద ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్యనందిస్తామన్నారు. కేంద్రంలో ఉన్న పీయం నరేంద్ర మోదీ బ్లాక్ మనీ వెలికి తీసి ప్రతి అకౌంట్‌లో రూ. 15లక్షలు వేస్తామని తెలిపి ఒక్క అకౌంట్‌లో సైతం డబ్బులు పడలేదని, 2కోట్ల ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్న హామీలు నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇచ్చే హామీలు హామీలుగా ఉన్నాయని అమలు కాలేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతుందన్నారు. నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్ పదవి కాంక్షతో కోరుట్ల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు వచ్చారని, అరవింద్‌ను ప్రజలు విశ్వసించరన్నారు. ఎంపీగా ఉన్న అరవింద్ కోరుట నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో రెండవ స్థానంలో నిలిచి 55వేల ఓట్ల పైలుకు వచ్చాయని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. అనంతరం జోగిన్‌పల్లి, సంగెం గ్రామాలకు చెందిన వారితో పాటూ పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, ఎంఏ. నీయం, నర్సయ్య, శశిందర్‌రెడ్డి, వెంకటేష్, పలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరా గాంధీ

కోరుట్ల, ప్రభాతవార్త



దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరా గాంధీయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ దేశాన్ని నడిపించిన చరిష్మా గల నాయకురాలన్నారు. 1959లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మొదలైన వారి ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20సుత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘ సంస్కర్త ఇందిరాగాంధీయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, ఉపాధ్యక్షులు ఎంఏ.నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి మాక్యల నర్సయ్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, నజ్జు, ముజిబిత్, బారి, విజయ్, ఇర్షాద్‌అలీ, శశి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆదాయం రూ. 72వేలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్‌పెక్టర్స్ ఆర్.రవికిషన్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 72వేల 150 ఆదాయంగా సమకూరింది. ఈ లెక్కింపులో ఈఓ విక్రమ్, అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నర్సయ్య, భక్తులు రాజేశ్వర్, మహేష్, ఇందిర, రాజేశ్వరి, సుశీల తదితరులు పాల్గొన్నారు. .

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మిడియం పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, రాష్ట్రీయ ఐక్యతా దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకతా రన్‌పేరుతో విద్యార్థులచే 2కే రన్ నిర్వహించి, ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేత సంస్థానాల విలీనం జరిగి, అఖండ భారత్ ఏర్పడిందన్నారు. ఇదే ఐకమత్యంతో మనమంతా నివసించాలని పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ.బారీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెలీనా బారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ సెంటర్‌లలో...**

పట్టణంలోని బాలాజీరోడ్, బిలాల్‌పుర అంగన్‌వాడీ సెంటర్‌లలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లోని పిల్లలు, తల్లులచే ప్రతిజ్ఞ చేయించి, దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితం అవుతామని, ఈ సందేశాన్ని తోటి వారందరికీ విస్తరింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రేమలత, అంగన్‌వాడీలు ఇమ్రానా, సాయిశ్వరి, ఆయా రాణి, యశోధ తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా సదానందం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎగ్గేటి సదానందం ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్లూరు సదానందం మంగళవారం ఎగ్గేటి సదానందంకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల నాయకులు పుల్లూరి సదానందం, మడపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు శంకర్, రమేష్, అశోక్, ఫయాజ్, లక్కీ, రోహిత్, సూర్య తేజ కి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, తనకు అప్పగించిన బాధ్యతకు తగిన విధంగా శ్రమించి అందరికి అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోరుట్ల వార్త



## బీజేపీ ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్ రక్తదానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని విజయ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మీబాయ్ అను మహిళకి అత్యవసర నిమిత్తం ఏ-పాజిటివ్ ప్లేట్‌లెట్స్ ఎక్కించాలని వైద్యులు సూచించారు. అదే ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న కోరుట్ల పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు, సామాజిక సేవకుడు గందె నవీన్‌కుమార్ మెట్‌పల్లిలోని బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి ప్లేట్‌లెట్స్ ఇచ్చి ఆదుకున్నాడు. ప్లేట్‌లెట్స్ దానం చేసిన, 23సార్లు రక్తదానం చేసిన నవీన్‌కుమార్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు అభినందించారు.

## 4వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 4వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో ఆ వార్డు కౌన్సిలర్ ఎండి.సాబీర్, 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాటం కృష్ణ, బొల్లె పురుషోత్తం, అల్లం రాజమౌళి, మనోజ్, కళ్యాణ్, రమణ, మధు, శ్రీకాంత్, కిరణ్, రాజశేఖర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ నాయకుల చేరిక

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మాజీ కౌన్సిలర్ హమీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నద్దు, ఇమ్రాన్, అస్లాం, ఫహద్, గోసంగి సంఘ మాజీ అధ్యక్షుడు సోరుపాక సాంబయ్య, గౌరవాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి దాసరి చిరంజీవి, మంత్రి మహేష్‌లు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల సంజయ్ భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కుల సంఘాల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

## ఒడ్డెర్లకు పూర్వ వైభవం కల్పిస్తాం
## ఎమ్మెల్సీ ఎల్.రమణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఒడ్డెర్లకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో సమ ప్రాధాన్యత ఇచ్చిందని,ఒడ్డె రాజులుగా పేరు పొందిన ఒడ్డెర్లను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా పూర్వవైభవం తీసుకువస్తామని ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు.జిల్లా కేంద్రంలోని బూసి లక్ష్మినారాయణ గార్డెన్‌లో ఒడ్డెర్ల ఆత్మీయ సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సమ్మేళనానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ,దావ వసంత,మాజీ మంత్రి రాజేశం గౌడ్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ శారీరక శ్రమనే పెట్టుబడిగా మండలాలను మట్టిని నమ్ముకుని కండలను కరిగిస్తూ సమాజ నిర్మాణంలో ఒడ్డెరులు ప్రధాన పాత్రపోషిస్తున్నారన్నారు. శారీరక శ్రమ తగ్గించేందుకు ఒడ్డెర్లకు మిషనరీలను సబ్సిడీపై అందిస్తామన్నారు.ఉప్పల్ భగాయత్‌లో మాదిరిగా జిల్లా కేంద్రంలో ఒడ్డెర భవనానికి ఎకరం స్థలం కేటాయించామని,భవన నిర్మాణం బాధ్యతను సైతం మేమే తీసుకుంటామన్నారు. శ్రమనే నమ్ముకున్న ఒడ్డెర్లను గతంలో సంచార జీవులుగా పరిగణించి ప్రభుత్వ పరంగా ఎలాంటి లబ్ధిచేకూర్చలేదని,కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వీరికి స్థిర నివాసులుగా గుర్తింపు లభించిందని,ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నూకపల్లి అర్బన్‌కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను సైతం అందించామన్నారు.ఒడ్డెర్ల దీవెనతోనే రేపు తెలంగాణలో కెసిఆర్ సర్కార్ హ్యాట్రిక్ కొట్టబోతుందన్నారు.నవంబర్ 30న జరిగే ఎలక్షన్‌లో కారుగుర్తుకు ఓటు వేసిడా.సంజయ్‌ను రెండోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

### ఒడ్డెర్లతో ఆత్మీయ అనుబంధం ఉంది
### - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

నియోజకవర్గంలోని ఒడ్డెర్లతో ఉన్నది ఆత్మీయ అనుబంధమని,ప్రతి ఒక్కరిని పేరుపేరున పిలిచేంత చనువు ఉందని,గడిచిన ఐదు సంవత్సరాల్లో ఒడ్డెర్లను అన్ని రంగాల్లో సమ ప్రాధాన్యత కల్పించానని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో అంతర్గాం,కొత్తపేట,రంగపేట్ గ్రామాల్లోని ఒడ్డెర కాలనీలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చామని,సారంగాపూర్ మండలంలోని గణేష్‌పల్లెను సైతం త్వరలోనే గ్రామ పంచాయతీగా మారుస్తామన్నారు.ఒడ్డెర కాలనీలో గతంలో తాగేందుకు గుక్కెడు నీళ్ల కరువయ్యాయని అంతర్గాంలోని ఒడ్డెర కాలనీలో గతంలో ఐదు బోర్లు వేసినా చుక్క నీరు రాలేదని,కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు సందర్భంగా మాజీమంత్రి రాజేశంగౌడ్ మాట్లాడుతూ మీతోనే ఉంటాము.మీ ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు.జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ ఒడ్డెరలు సమాజానికి పునాదుల్లాంటి వారన్నారు.గతంలో స్థిరమైన జీవితం లేక ఒడ్డెర్ల బతుకులు ఆగమయ్యాయని,ఒడ్డెర్లను గత ప్రభుత్వాలు రాజకీయంగా వాడుకోవడమే కానీ ఆదుకోలేదన్నారు.తీరినాయమన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో డా.సంజయ్‌కుమార్‌కు మద్దతు ప్రకటించి ఓటేసి గెలిపించాలన్నారు.



## జగిత్యాల వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన యువకులు,మహిళలు పలువురు,మంగళవారం కొడిమ్యాలలో మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గడ్డం చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.వారికి చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.చేరిన వారిలో నేరెళ్ల మోహన్,చిట్యాల గంగస్వామి,దుబ్బాక అశోక్,కొండయ్య,ఎల్లయ్య అశోక్,మోహన్,మల్లయ్య, గంగాధర్,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెలివేరి నారాయణగౌడ్,పార్టీ నాయకులు జమల్పురి రాజేంధర్,ముత్యం శంకర్, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో మంగళవారం వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశానికి చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు.భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషిని శ్లాఘించారు.అంతే కాకుండా ఐక్యతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకగా స్వతంత్ర్య భారతావని రూపశిల్పింగా,రైతుల అభ్యున్నతికి పాటుబడిన వ్యక్తిగా ఆయన ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోతారన్నారు.550 సంస్థానాలను విలీనం చేసి ఐక్యభారతాన్ని నిర్మించిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,గంద్ర ప్రవీణ్‌రావు,నారెందుల శ్రీనివాస్,వనమాల సత్యనారాయణ,బండారి మల్లికార్జున్,బొందుకూరి శ్రీనివాస్,గదాసు భూమన్న,రాజేంధర్,ఎడమల వెంకన్న,బషెట్టి దుబ్బరాజం,సంపత్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా జవ్వాజీ ప్రభాకర్ గౌడ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా తిమ్మాపూర్ మండల పరిధిలోని మొగిళిపాలెం గ్రామానికి చెందిన జవ్వాజీ ప్రభాకర్ గౌడ్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ లు తెలిపారు. కరీంనగర్ పట్టణంలో ఈ నియామక పత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. తనను సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుల నియామకానికి కృషి వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కాగా సంఘం కొరకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకి గాయాలు

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం రాత్రి అదుపు తప్పి ద్విచక్ర వాహనం కింద పడడంతో మహిళకి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సిరిపురం చిన్న మల్లవ్వ (40) అనే మహిళ తన ద్విచక్ర వాహనంపై వేములవాడ నుండి రుద్రంగి కి వస్తుండగా మండల కేంద్రంలో అదుపు తప్పి కింద పడడంతో సిరిపురం చిన్న మల్లవ్వ తలకి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. చికిత్స నిమిత్తం సిరిపురం చిన్న మల్లవ్వని వేములవాడలోని ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అల్లాడి యాదగిరి రావు, బిక్కినేని కరుణాకర్ రావు, కొలిపాక చంద్రయ్య, ఓగులవేన సుధాకర్ గౌడ్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి సోమవారం రాత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజీద్ పాషా, ఓడేడు గ్రామ కాంగ్రెస్ నాయకులు దాసరి చంద్రమౌళి, ప్రభాకర్, సత్యనారాయణ రావు, కుడుదుల వెంకన్న తదితరులున్నారు.

## గీతకార్మికుల భవిష్యత్ కార్యాచరణపై చర్చ

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని సర్వాయి పాపన్న గీతా కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేశం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికై, భవిష్యత్ కార్యాచరణకై చర్చించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కట్ట నర్సగౌడ్, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు నేరేళ్ళ సుభాష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రసమయి ప్రచారం

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని ఎరుడపల్లి, అర్కండ్ల, ముత్తారం, మక్త పలు గ్రామాల్లో సాయంత్రం ఎరుడపల్లి గ్రామ సర్పంచ్ రంజీత్ రావు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ రోడ్ షోలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వంలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన వారందరికి అందజేస్తుందన్నారు. కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను దేశంలోనే ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రవేశపెట్టిందన్నారు. రానున్న నవంబర్ 30వ తేదిన కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రసమయికి గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎంపిటిసి జంగిలి సంపత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ప్రోత్సాహంతోనే ప్రభాకర్‌రెడ్డిపై దాడి

ధర్మపురి,ప్రభాతవార్త :

ప్రజల మద్దతు పొందలేక కాంగ్రెస్ నాయకులు భౌతిక అధికారులకు దిగుతున్నారని,కాంగ్రెస్ నేతల ప్రోత్సాహంతోనే మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై భౌతిక దాడులకు పాల్పడ్డారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు.ధర్మపురి మండల కేంద్రంలో బారాసా పార్టీ కార్యాలయంలో మంగళవారం మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారాసా ప్రభుత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ వారఉ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.తెలంగాణలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడు చూడలేదని విమర్శించారు.తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ శాంతియుతంగా పోరాటం చేశారని,కెసిఆర్ చేసిన ఉద్యమం గాంధేయ ఉద్యమం లాంటిదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుండి రాష్ట్రం ఎంతో ప్రశాతంగా ఉందని,ఇలాంటి రాష్ట్రంలో రక్తపు మరకలు పూస్తున్నారని ఆరోపించారు.ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి పట్ల రేవంత్‌రెడ్డితోపాటు ఇతర ముఖ్య నేతలు ఎవరు ఖండించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,బారాస ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మెన్ శివ శ్రీనివాస్**

**-మొగిలిపేటలో కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన**



మల్లాపూర్ - ప్రభాతవార్త :
గ్రామాల్లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో చేపట్టే ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మెన్ శివ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని మొగిలిపేట గ్రామంలో మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంను వైద్య శిబిరంను సభ్యులతో కలిసి లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మెన్ శివ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే 30కంటి వైద్య శిబిరాలను నిర్వహించి 1500మంది రోగులకు కంటి వైద్య శస్త్ర చికిత్సలు చేయించినట్లు తెలిపారు. అలాగే లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం, మూడు బాడీ ఫ్రీజర్లు, రోగులకు సౌకర్యార్థం అధునిక బెడ్, తదితర సేవా కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ శిబిరంలో 75మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 52 మంది రోగులను ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దవాఖానకు తరలించినట్లు తెలిపారు. మొగిలిపేట లైఫ్‌కేర్ మెడికల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరానికి సహకారం అందించినందుకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, కార్యదర్శి తోట రాజరెడ్డి, రేకుర్తి కంటి వైద్యుడు ప్రభాకర్, సభ్యులు తోకల రాజు, మిట్టపల్లి మహేష్, డా.వెంకటస్వామి, మార్గం రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పార్టీ కొరకు పని చేసిన వారిని విస్మరించిన కాంగ్రెస్



మెట్‌పల్లి - ప్రభాతవార్త :
కాంగ్రెస్ ఆధిష్టానం ఇటీవల ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపిక చేయడంలో కోరుట్ల నియోజకవర్గంలో ప్రజల కోసం పనిచేసే వ్యక్తులను కాకుండా స్వార్థం కోసం పార్టీలో ఉండే వారికి టికెట్ కేటాయించిందని అభ్యర్థి నచ్చకపోవడంతోనే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ త్వరలో నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకులతో కలిసి పని చేయనున్నట్లు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని కొరియర్ ద్వారా కాంగ్రెస్ ఆధిష్టానంకు పంపుతున్నట్లు తెలిపారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు హాజరై మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కాగా మండలంలోని ఆయా గ్రామాల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జువ్వాడి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాశిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గూడ శ్రీకాంత్, లక్కడి నర్సక్క, కొమొరెడ్డి లింగారెడ్డి, వెంకటస్వామి, జెట్టి లింగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడంపై టిడిపి నాయకుడి హర్షం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



గత కొన్ని రోజుల క్రితం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు పట్ల ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పట్టణానికి చెందిన టిడిపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పిప్పెర శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై అక్రమంఆ కేసులు నమోదు చేసి ఆరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఏది ఏమైనా నిజం గెలుస్తుందని టిడిపి పార్టీ నమ్మిందని ఇప్పుడు అదే నిజమైందని తెలిపారు. అలాగే చంద్రబాబు నాయుడు త్వరలోనే ఎలాంటి అవినీతి ఆరోపణ లేకుండా ఋజువు చేసుకుని త్వరలోనే కడిగినా ముత్యంలా బయటకు వస్తారాని తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాల పంపిణీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో సుమారు 25మంది విద్యార్థులకు పలుకలు, బలుపలు, నోట్‌పుస్తకాలను ఉమ్మడి జిల్లా ఆర్ఎంపి, పిఎంపిల కార్యదర్శి డా.పెంట లింబాద్రి మంగళవారం పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు తప్పక రావలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు కొమురం మాధవి దేవి, పాఠశాల హెచ్ఎం నవీన్, నాయకులు కల్లెడ నరేందర్, మగ్గిడి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఒక్క కాంగ్రెస్‌తోనే అని నమ్ముతూ...కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**-కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఎక్కడ లేదని అభివృద్ధి ఒక్క కాంగ్రెస్‌తోనే అని నమ్ముతూ కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరుగుతున్నాయని కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మంగళవారం పట్టణానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు సుమారు 300మంది మహిళలు, 200 మంది పురుషులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జువ్వాడి నర్సింగరావు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ ప్రతి పక్షాల నుండి కాంగ్రెస్‌లోకి ఇట్టి చేరికలు తెలంగాణ రాష్ట్రానికి శుభసూచికమని డిసెంబర్ 9న తెలంగాణాలో కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందని తెలిపారు. ఆధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త సైనికులా కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## త్రిశక్తి ఆలయంలో సాముహిక లలితా సహస్రనామా పారాయణం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో సుమారు 50 మంది మహిళ భక్తులు మంగళవారం లలితా సహస్ర పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సాముహిక లలితా సహస్రనామం పారాయణం చేసి మహిళలంతా ప్రతినెల ఒక దేవాలయంలో లలితా సహస్రనామ పారాయణం చేస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం ముగ్గురమ్మలు కొలువై ఉన్న త్రిశక్తి దేవాలయంలో పారాయణం చేశామని హిమజ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిత, స్వాతి, రాధిక, శిరీష, హరీష, స్వరూప, వైష్ణవి, రాజశ్రీ, గీత, తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో టిఆర్ఎస్ ఎమ్మెల్యే సతీమణి ఎన్నికల ప్రచారం



మెట్‌పల్లి - ప్రభాతవార్త :
పట్టణంలోని 13వ వార్డు బాలకృష్ణ నగర్‌లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజని దేవి తనయుడు, టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు భారీ మెజారిటితో గెలిపించాలని మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించిన విద్యాసాగర్‌రావు తనయుడైన డా.కల్వకుంట్ల సంజయ్‌ని ఇప్పుడు మరోమారు గెలిపించాలని, డా.సంజయ్ గెలిచిన తర్వాత నియోజకవర్గంను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్లు ఒజ్జల బుచ్చిరెడ్డి, ఏనుగందుల వనజ, భీమనాతి భవాని, ఉజగిరి లక్ష్మి, కిషోర్, జియా, మన్నెఖాన్, కోఆప్షన్ గైని లావణ్య, నాయకులు జరుపుల బారతి, లింగంపల్లి సంజీవ్, గజం రవి, సారథి గౌడ్, హాలీం, రాజరెడ్డి, రమేష్ రాయల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను ఆశీర్వదించి మేడిపల్లి సత్యంను గెలిపించండి

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

మల్యాల, ప్రభాత వార్త:



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి చొప్పదండి నియోజకవర్గంలో రెండుసార్లు ఎన్నికల బరిలో ఉండి ఓడిపోయినా కూడా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి ఉద్యమిస్తున్న ప్రజా నాయకుడు మేడిపల్లి సత్యంను గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్యాల మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యంతో కలిసి గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కు అధికారాన్ని ఇవ్వా లని, స్థానిక సమస్యలపై నిరంతరం పోరాడుతున్న మేడి పల్లి సత్యంకు అవకాశం ఇవ్వాల్సి న అవసరం ఉంద న్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఉక్కు మహిళా ఇందిరా గాంధీ అని, ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని, కాంగ్రెస్ పాలనలో బాలికల సంరక్షణ పథకం ద్వారా రెండు లక్షలు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసి ఒక లక్ష ఇస్తున్నారని, రైతుల వద్ద ధాన్యం కొనుగోలు కోతలు పెడితే బిఆర్ఎస్ నాయకులు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు ప్యాకేజీల పథకం అమలు చేసి ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామన్నారు. అంతేకాకుండా మల్యాలలో డిగ్రీ కళాశాల, వంద పడకల ఆసుపత్రి, విఆర్కె కళాశాల నుండి డబుల్ రోడ్డు ఏర్పాటు తో పాటు స్థానిక సంస్థల బలోపేతం మండల అభివృద్ధి రెట్టింపు చేస్తామన్నారు.

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపిటిసి**

మల్యాల బిఆర్ఎస్ కు చెందిన ఎంపిటిసి ఆగంతం రవళి వంశీధర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ గ్రామాల నుండి కూడా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, మాజీ జడ్పిటిసిలు శోభారాణిలు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యపు శంకర్, మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, లక్ష్మణ చారి, వినయ్, రామాంజ నేయులు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రామగుండంలో ధనవంతులతో... పేదింటి ఆడబిడ్డకు జరుగుతున్న పోరాటమిది

**- అవమానాలకు గురి చేసిన నాయకులకు బుద్ధి చెప్పాలి**
**- కార్యాలయ ప్రారంభంలో బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో ధనవంతులకు, పేదింటి ఆడబిడ్డకు జరుగుతున్న పోరాటం అని బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. వందల కోట్లు ఉన్న అధిపతికి... పేదింటి ఆడబిడ్డకు మధ్య ఈ ఎన్నికల యుద్ధం కొనసాగుతుందని, వారికి సరైన బుద్ధి చెప్పే రోజులు వచ్చాయని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ మేరకు అంతర్గాం మండలంలోని బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించి, గ్రామాల ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మంగళహారతులతో మహిళలు, స్థానిక ప్రజలు సంధ్యారాణికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో కనీసం గ్రామాల వైపు కన్నెత్తి చూడని నాయకులు ఎన్నికలు రావడంతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి, ఓట్ల కోసం వస్తున్నారని, వారికి బుద్ధి చెప్పే సరైన సమయం వచ్చిందని అన్నారు. ఎంతో మంది నుంచి ఉద్యోగాల పేరుతో తన అనుచరులు, డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రామగుండం మండలంలోని అంతర్గాంతోపాటు చుట్టూ పక్కల గ్రామాలలో ఉన్న ప్రజలతో కుటుంబ సభ్యులుగా నాకు సన్నిహిత్యం ఉందని, ప్రతీ ఒక్కరితో సత్సంబంధాలు ఉన్నాయని, ఇప్పటి వరకు ఓటమి ఎరుగని నాయకురాలిగా గెలిపించిన ప్రజలు బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఎటువంటి పదవీ లేకుండా 30 ఏళ్లుగా రాజకీయంలో ప్రజలకు సేవ చేస్తున్నానని, మహిళగా రామగుండం నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాలతోపాటు పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం ఎగ్లాస్‌పూర్ నుంచి కందుల సత్తయ్య, ఆకునూరి కర్ణాకర్, మాదాసి శంకర్, అల్వాల కొమురయ్య, వడ్డెపల్లి పర్వతాలు, కంది రాజేందర్, తూడూరి హరీష్, దొరిశెట్టి కుమార్, కట్కూరి వెంకటేష్, ఆడేపు రామయ్య, దిగుట్ల స్వామి, ఐట్ల రంజిత్, గోర్క రాంబాబు, మాదాసి ఉదయ్, బాలసాని సత్తయ్య గౌడ్‌లు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిలుక శంకర్, ఆర్ముల్ల శంకర్, చిలుక రమేష్, రాజేందర్, నరేష్, లక్ష్మణ్, శంకర్, గోలివాడ సాయి కృష్ణ, గుమ్మల నరేష్, వెంకన్న, పురుషోత్తం, రవి, చరణ్, రమేష్, డేవిడ్ రాజు, తిరుపతి, రాజేశం తదితరులున్నారు.

# పచ్చని తెలంగాణలో రక్తపాతం సృష్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ

**- ఓటమి భయంతో అసహనానికి గురవుతున్నారు**
**- రామగుండంలో కూడా ఒకప్పటి గుండాయిజం పురుడు పోసుకుంటుంది**
**- పద్నాలుగా సంవత్సరాల పాటు జరిగిన సంగ్రామంలో ఒక్క రక్తంచుక్క రాలేదు**
**- ప్రజల ఓట్ల ద్వారా గెలవాలి కానీ రక్తపాతంతో కాదు**
**- భౌతిక దాడులను ఖండించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

పచ్చని పంట పొలాలతో విరాజిల్లుతున్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్తపాతం సృష్టిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షులు కోరు కంటి చందర్ ఆరోపించారు. దు బ్బాక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై సోమవారం నాడు జరిగిన కత్తి పోటు సంఘటనపై ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మంగళవారం సాయంత్రం గోదావరిఖని పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత పచ్చని పంట పొలాలతో ప్రజలు సుఖ శాంతుల విరాజిల్లుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చూడలేకపోతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఓటమి చెందుతున్న భయంతో కాంగ్రెస్ పార్టీ వారు ఓటమి భయయంతో అసహనానికి గురవుతున్నారని కోరుకంటి చందర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం సుమారు పద్నాలుగు సంవత్సరాల పాటు జరిగిన ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత తెలంగాణ ప్రజలదని, ఉద్యమ నాయకులు చరిత్ర అని ఆయన ఉదహరించారు. ప్రజల ఓట్ల ద్వారా గెలుపొందాలని, ఇలా భౌతిక దాడులకు పాల్పడటం ద్వారా ప్రజాప్రతినిధులు కాలేరని ఆయన హితవు పలికారు.



అలాగే రామగుండంలో కూడా గతంలో ఉన్న గుండాయిజంను గుర్తుకు తెప్పించే ఉధంతాలకు పాల్పడుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఇలాంటి ఆ ప్రజాస్వామిక చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, తానిపర్తి గోపాల్ రావు, తోడేటి శంకర్ గౌడ్, మాదాసు రామమూర్తి, వంగ శ్రీనివాస్, మండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన యువకులు

రామగిరి-ప్రభాతవార్త

సెంటినరికాలనీ లోని స్థానిక ఐఎన్‌టీయూసి భవన్‌లో పన్నూర్ ఎంపీటీసి చిందం మహేష్ ఆద్వర్యంలో పన్నూరు గ్రామ పంచాయతీ పరిదిలోని సెంటినరి కాలనీకి చెందిన కొదురుపాక అఖిల్, తరుణ్ సామ్రాట్, పవన్, అరవింద్, రాకేష్ బాబు మరియు కొంతమంది యువకులు కాంగ్రేస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు, శ్రీధర్‌బాబు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రేస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. వీరికి ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



## రాజన్న సిరిసిల్ల వార్త



# నేటి నుంచి గడప గడపకు బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త ః

సిరిసిల్ల పట్టణంలో గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బుదవారం నుంచి నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తెలిపారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ శాఖ అద్యక్షులు జిందం చక్రపాణి అద్యక్షతన సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్బంగా పట్టణ అద్యక్షులు చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతాన్ని మంత్రి కెటిఆర్ గతంలో ఎప్పుడు చూడని విదంగా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తూ పారదర్శకంగా సేవలను అందిస్తున్న కెటిఆర్‌ను ఈసారి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బుదవారం ఉదయం 9 గంటలకు స్థానిక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రచారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీన్, జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, బిసీ సెల్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, నాయకులు మంచె శ్రీనివాస్, అగ్గి రాంలు, దార్నం లక్ష్మినారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బోయిని సదన్ మహారాజ్

సైదాపూర్, ప్రభాత వార్త:

ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది, విద్యావంతుడు బోయిని సదన్ మహారాజ్ పోటి చేస్తున్నట్లు ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పారపు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బోయిని సదన్ మహారాజ్ మాట్లాడుతూ.... సర్వాయి పాపన్న గౌడ్ ఆశయం ధర్మసమాజ్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణలో 90 శాతం ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాలు అయినటువంటి బిసి, ఎస్సి, ఎస్టి ల స్వరాజ్యాన్ని నిర్మించడం కోసం ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. టార్చిలైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను ఆయన అభ్యర్థించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ తాళ్ళ నరేష్, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రచార ఇంచార్జీ బొరగాల సదన్, సైదాపూర్ మండల నాయకులు మొలుగూరి భూపతి, తదితరులు పాల్గొన్నారు.

# 40ఏళ్ల చరిత్ర తిరగరాస్తా.. కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తా

**- ప్రజల వాకిళ్లలో సేవకునిగా పనిచేస్తా.. కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో పాలకులు.. ఎప్పుడు ప్రజలకు సేవకులేనన్న విషయాన్ని విస్మరించి, హుజురాబాద్ నియోజకవర్గంలో పాలకులు, నాయకులు ప్రజల పట్ల యాజమానుల్లా వ్యవహరిస్తున్నారని, వారి రాచరిక పాలనకు చరమగీతం పాడి 40ఏళ్ల చరిత్ర తిరగరాస్తా.. కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తా.. ప్రజల వాకిళ్లలో సేవకునిగా పనిచేస్తా అంటూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు వాడివేడిగా మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో పలు చోట్ల పార్టీ మంగళవారం ఎన్నికల కార్యలయాలను ప్రారంభించి, ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకల్లో ఘనంగా నివాళులు అర్పించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మాజీ ఎంపిటిసి బాసాని కనుకలమ్మ, ఆమె భర్త బాసిని పాపిరెడ్డితో పాటు సుమారు వందమందికి పైగా మహిళలు, బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పత్తిక్రిష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అభ్యర్థి ప్రణవ్‌బాబు మాట్లాడుతూ 1962నుండి హుజురాబాద్ నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఒక ఘనమైన రాజకీయ చరిత్ర ఉందని, ఈ గడ్డపై దివంగత ఇందిరాగాంధీ లాంటి మహోన్నత నాయకురాలు, జమ్మికుంటలో బహిరంగ సభలో పాల్గొన్న విషయాన్ని ప్రణవ్‌బాబు గుర్తు చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఒకనాడు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన దిగ్గజాలు శాసించిన గడ్డ హుజురాబాద్ ప్రాంతం అన్నారు. ఇప్పటికి 40 సంవత్సరాలుగా ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు పలుమార్లు రాజకీయ ఎత్తులు, జిత్తులతో గెలుపొంది, ఈ ప్రాంత అభివృద్ధిని విస్మరించారన్నారు. 40సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పూర్వ చరిత్రను ఈసారి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తిరగరాసి, కాం గ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తానని ప్రణవ్‌బాబు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఇతర రాజకీయ పార్టీల నుండి చేరికలు, కూడికలు పెద్ద ఎత్తున ఉంటాయని, పూర్వపు కాంగ్రెస్ వాదులు.. నిరుద్యోగ యువత, విద్యావంతులు, రాజకీయంగా అనిచివేయబడ్డవారు, అనేక కారణాల వల్ల ఆధారణకు నోచుకుని వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని గ్రామాగ్రామాన తిరుగుతారని, సింగపూర్ రాజేశ్వర్‌రావు ఆశయాలను హుజురాబాద్ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొనసాగిస్తానన్నారు. నేను వయస్సులో చిన్నవాడినైన.. రాజకీయాలలో ఆరితేరిన కాకున్న.. ప్రజల కష్టసుఖాలను, వారి అవసరాలను సామాజికంగా గుర్తేరిగిన వాడినని, చిన్నవాడినైన హుజురాబాద్ ప్రజలకు పెద్ద పెద్ద పనులు చేసిపెట్టే సత్తా ఉన్నవాడినని, నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, యండి సలీంపాషా, బాలసాని రమేష్, సుంకరి రమేష్, తౌటం రవీందర్, పూదరి రేణుక, శివకుమార్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో రూ.1లక్ష 50వేలు సీజ్



**మల్లాపూర్ - ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్‌లో భాగంగా మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ చెక్‌పోస్ట్ వద్ద అడిషనల్ ఎస్పి ప్రభాకర్ రావు, మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు చేపట్టగా గోధూర్ గ్రామం నుండి ఖానాపూర్ వైపు వెళ్తున్న ఖానాపురం మండలం బాదనకుర్తి గ్రామానికి చెందిన అలిశెట్టి రమేష్ ద్విచక్ర వాహనం టిఎస్01ఇసి7220లో రూ.ఒక లక్ష 50వేల నగదును మంగళవారం స్వాధీనం చేసున్నారు. ఇట్టి నగదుకు ఎలాంటి రశీదు చూపకపోవడంతో సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ, మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్, ఎస్ఎస్‌టి డిటి శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి ఎన్.శ్రీనివాస్, - ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి ఎన్.శ్రీనివాస్,ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ప్రాథమిక కేంద్రంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ప్రతి మంగళవారం కోసం చేపడుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ప్రతి మంగళవారం పరీక్షలు నిర్వహించబడునని జిల్లా ఉపవైద్యాధికారి ఎన్.శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి తెలిపారు.దీనికి గాను మహిళలకు వచ్చే మూడు రకాల క్యాన్సర్లను గుర్తించడానికి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రక్తహీనత,అధిక బరువు,మహిళల నెలసరి సమస్యలు లేడీ డాక్టర్ ద్వారా పరీక్షించబడునని రొమ్ములో గడ్డలు ఉన్నట్లయితే హైదరాబాద్ క్యాన్సర్ ఆసుపత్రికి పంపి అక్కడ తగు చికిత్స చేయించబడునని రేడియేషన్ చేయించబడునని అంతే కాకుండా థైరాయిడ్,సిబిపి పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు.జిల్లా మొత్తంలో ఏడు కేంద్రాలు కొనసాగుతున్నాయని,వీటిలో 3 జగిత్యాల పట్టణంలో ఉన్నాయని ప్రతి మంగళవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి ఎన్.శ్రీనివాస్, డా.జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.చైతన్య రాణి,పిహెచ్ ఎం.వేణుగోపాల్, స్టాఫ్ నర్సు సౌజన్య పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది

**- జగిత్యాల జిల్లా స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీనారాయణ**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైనదని అందుకే 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి ఓటుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై కళాశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జిల్లాలోని 103 కళాశాలలతో పాటు,డిఆర్డీవో,మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు,యువతకు 18 సంవత్సరాలు నిండిన వారందరికీ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.సి విజిల్ యాప్,1950 టోల్ ఫ్రీ నంబర్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.యువతకు దేశ భవిష్యత్తును మార్చే సత్తా ఉందని యువత ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అలాగే ఇంట్లో ఉండే కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు.ఎలాంటి ప్రలోభాలకు,బెదిరింపులకు గురి అయినట్లు గమనిస్తే సివిజిల్ యాప్ లో ఫిర్యాదు చేస్తే ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు త్వరితగతిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.వృద్ధులకు,వికలాంగులకు ఫారం 12డి పై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే విధంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీనారాయణ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నారాయణ,స్వీప్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపల్,కళాశాల అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ - సిరిసిల్లలో కొవ్వొత్తులు, బైక్ ర్యాలీలు**





**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో బైక్, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ నుంచి పాత బస్టాండ్, గాంధీ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అక్కడి నుంచి పోలీస్ స్టేషన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు పోలీసులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా రణక్షలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్దతతో విధులు నిర్వహిస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండ ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరుల త్యాగాలను సూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకమవుతూ మన్ననలు పొందాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీసులకు దేశంలోనే మంచి పేరు ఉందని దానిని మరింత ఇనుమడింపజేసేలా పని చేయాలన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని వారి ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. అమరవీరుల వారోత్సవాలలో బాగంగా వ్యాసరచన పోటీలు, షార్ట్‌ఫిలిమ్స్, ఓపెన్ హౌజ్‌లు, బైక్‌ర్యాలీ, రక్తదాన శిబిరం తదితర కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు అజయ్ రెడ్డి, నాగేంద్రచారి పట్టణ సిఐ ఉపేందర్‌తోపాటు జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర బీడీ టేకేదారుల సంక్షేమ సంఘం బిఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు

**- తీర్మానం లేఖను రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్‌కు అందజేత**

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ బీడీ టేకేదారుల సంక్షేమ సంఘం తీర్మాణం చేసింది. ఈ మేరకు తీర్మాణం లేఖను రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్‌కు అందజేశారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో జరిగిన సమావేశంలో తీర్మాణం లేఖను వినోద్ కుమార్‌కు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా టేకేదారులు, బీడీ కార్మికులు, ప్యాకర్లు, భట్టీవాల, తునికి ఆకు సేకరణ దారులు కలిపి మొత్తం ఆరు లక్షల మంది కుటుంబాలు ఉన్నాయని వీరంత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఇప్పటికే సూచించడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుంపల నారాయణ, ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి ఐలా రెడ్డి వెల్లడించారు. తమకు ఆసరా పింఛన్లు ఇస్తూ ఆర్థికంగా అండగా నిలిచిన సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటామని వారు తెలిపారు. టేకేదారుల నిర్ణయం పట్ల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, నాయకులు అన్నల్‌దాస్ వేణు, కంసాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌లో చేరిన జయపాల్ రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సాధారణంగా పార్టీల్లో అభ్యర్థులను ప్రకటించాక అసంతృప్త నేతలు బయటకి రావడం సహజం. కానీ కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్ కార్యదక్షత, పనితీరుతో దానికి భిన్నమైన శైలి ఉంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని ప్రచారం జరుగుతున్న కొత్త జయపాల్ రెడ్డి, కరీంనగర్ అభ్యర్థిని ఖరారు చేయడానికి ముందే ఆ పార్టీని వదిలేసి బీఆర్ఎస్‌లో చేరారు. దీంతోపాటు కరీంనగర్ కార్పొరేషన్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న మరో ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లు మర్రి భావన, కచ్చు రవి, బీజేపీ నేత మర్రి సతీష్ ఇతర శ్రేణులు సైతం గులాబీ జెండాను చేతపట్టి ఎన్నికల రణక్షేత్రంలో దిగారు. తాజాగా మంత్రి గంగుల వారిని తీసుకొని బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్‌తో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ భలోపేతానికి కృషి చేయడంతో పాటు



రాబోయే రోజుల్లో కరీంనగర్ అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి తమ సాయశక్తులా కృషి చేస్తామని నేతలు తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి నాయకులు డాక్టర్ అంజన్‌కుమార్, రహమత్ హుస్సేన్‌లతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పద్మాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ దేశ ప్రధానిగా గరీబి హటావో నినాదంతో దేశంలో ఉన్న పేదరికాన్ని తరిమికొట్టడానికి కంకణం కట్టుకున్నటువంటి దీరవనిత ఇందిరా గాంధీ అని, వారి ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న సమయంలో కొన్ని దుష్టశక్తులు వారిని హత్య చేయడం జరిగిందని, ఇందిరా గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబం అని, కాంగ్రెస్ హాయాంలో ఇల్లు లేనటువంటి పేదవారికి ఇండ్లు నిర్మించడం జరిగిందని, 1978లో చొప్పదండికి ఇందిరా గాంధీ రావడం జరిగిందని, పెద్ద మొత్తంలో జనం వచ్చినప్పటికీ ఇందిరాగాంధీని అత్యంత దగ్గరగా చూడడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. 20 సూత్రాల పథకంతో దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని, వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని, సూర్య, చంద్రులు ఉన్నంత వరకు వారి పేరు చిరస్థాయిగా




నిలిచిపోతుందని, వారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, మడుపు మోహన్, సిరాజు హుస్సేన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, బొబ్బిలి విక్టర్, వంగల విద్యాసాగర్, ములకల ప్రవీణ్, షబానా, మహమ్మద్ దన్న సింగ్, పోరండ్ల రమేష్, ముల్కల కవిత, యోనా, ఊరడి లత, ఇమ్రాన్, నెల్లి నరేష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, దీకొండ శేఖర్, కుంభాల రాజకుమార్, వసీమ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, హనీఫ్, మన్నే జ్యోతి, సిరికొండ శివప్రసాద్, ఎర్ర శ్రీనివాస్, మతిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పాఠశాల పారమిత సందర్శన

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** సోమవారం హైదరాబాదుకు చెందిన ఇండియన్ హై స్కూల్ యజమాన్యం మొత్తం అధ్యాపక బృందము పారమిత పాఠశాలలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా వారు వివిధ తరగతులలో సమయాన్ని కేటాయిస్తు బోధనాభ్యసన ప్రక్రియలను నిశితంగా పరిశీలిస్తూ పారమిత అధ్యాపక వివిధ తరగతులతో కూర్చుని బోధనాభ్యసన ప్రక్రియను చూసారు. తదనంతరం పారమిత కన్వర్జేషన్ తరగతులు, గ్రిప్ ప్రోగ్రామ్, ధర్మ తరగతులు, అంతర్జాతీయ వేదికలు బెడ్-ఎడ్, టెడ్-ఎక్స్, టెడ్ సర్కిల్స్‌లను గురించి చర్చించారు. పారమిత పాఠశాలల అధినేతచే ఈ విద్యా సంవత్సరంలో మొదలు పెట్టిన ట్యాగ్ ప్రోగ్రామ్ ప్రతి విద్యార్థికి ఎంత ఉపయోగకరంగా ఉందో తెలుసుకున్నారు. అనంతరం సదరు అధ్యాపక బృందం పారమిత ప్రవేశపెట్టిన ఐడీఎల్(ఇంటర్ డిసిప్లీనరీ లర్నింగ్) పద్ధతి గూర్చి కూలకషంగా చర్చించారు. కరీంనగర్ లాంటి పట్టణంలో ఇంత మెరుగైన బోధనాభ్యస ప్రక్రియ ప్రపంచ ప్రమాణాలతో జరుగుతుండడం ఆశ్చర్యకరంగా ఉందంటూ పర్యటించిన అధ్యాపక బృందం తెలిపారు. చదువుతో పాటు సమాజంలో అత్యున్నత జీవితానికి బాటలు వేసే బోధనాభ్యసన ప్రక్రియ తమను విశేషంగా ఆకర్షించిందని పర్యటించిన ఉపాధ్యాయులు చెప్తూ ఈ అవకాశాన్ని ఇచ్చిన పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఈ.ప్రసాదరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా



ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ.. రాష్ట్ర, దేశ నలుమూలల నుండి రాబోయే రోజుల్లో వివిధ పాఠశాలలు పారమితను సందర్శించడానికి వస్తున్నాయని తెలుపుతూ, పారమిత యజమాన్యము, పారమిత నాయకత్వపు బృందం, ఉపాధ్యాయ బృందం పాఠశాలలకు ఉన్నత ప్రమాణాల విద్య కొరకై వివిధ పాఠశాలలకు శిక్షణను ఇచ్చే కార్యక్రమం నిరాటకంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, రితేష్ మెహత, శ్రీకర్, శర్మిష్ట, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పక్షవాతానికి యశోద హాస్పిటల్‌లో ఆధునాతన చికిత్స

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** విభిన్న రకమైన పక్షవాతంతో బాధపడుతున్న పేషెంట్‌కి, సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో, ఆధునాతన పద్ధతుల ద్వారా చికిత్స అందించినట్లు వైద్యులు మోహన్ కృష్ణ, మాధన్ దంతాల తెలిపారు. మంగళవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. సాధారణ పక్షవాతంకు భిన్నంగా పేషెంట్ రెండు కాళ్ళు పడిపోయాయన్నారు. పేషెంట్ సంపత్ కుమార్(46), సుల్తానాబాద్ ప్రాంతానికి చెందిన రైతు అని, ఒక రోజు ట్రాక్టర్ నడుపుతుండగా కుడి కాలు పనిచేయడం లేదని గమనించారనీ, మరుసటి రోజు ఎడమ కాలు కూడా పని చేయక, కూర్చోడానికి కూడా ఇద్దరు వ్యక్తులు అవసరం అయినట్లు పేషంట్ హాస్పిటల్‌లో తెలిపారని వివరించారు. పేషెంట్‌కి గతంలో 2018లో పేరాలసిస్(పక్షవాతం) ఎటాక్ అయ్యిందని, కొన్ని నెలల వ్యవధిలో పూర్తిగా కోలుకోవడం జరిగిందన్నారు. పేషెంట్‌కి బిపి, షుగర్ కాని హానికరమైన అలివాట్లు ఏమి లేనప్పటికీ రెండు కాళ్ళకు మాత్రమే పక్షవాతం వచ్చిందన్నారు. ఈ విషయం గమనించిన పేషెంట్ సంపత్ తదుపరి వైద్యం కోసం యశోద దావకానాకి రావడం జరిగిందన్నారు. హాస్పిటల్‌కి వచ్చిన తరువాత పేషెంట్‌కి మెదడులో రక్తం గడ్డకట్టడం వలన కాళ్ళకి పెరాలసిస్ వచ్చినట్లు తెలిసిందన్నారు. తదుపరి పరీక్షలలో హిమోగ్లోబిన్(21 గ్రాములు)




అధికంగా ఉన్నట్లు తెలిసిందన్నారు. హిమటాలజిస్టనీ సంప్రదించగా బోన్ మ్యారో ఆపరేషన్, బయాప్సి చేయ్యడం జరిగిందన్నారు. ఆ తర్వాత పరీక్షలలో పేషెంట్‌కు పాలీసైతీమియా వేరా అండ్ జాక్ 2 మ్యుటేషన్ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ వ్యాధి జన్యు పరమైన లోపం వలన రక్తంలో సమస్యతో రక్తం చిక్కబడి పేషెంట్‌కి రెండు సార్లు మెదడులో రక్తం గడ్డకట్టడం జరిగిందని, నిర్ధారించడం జరిగిందన్నారు. పేషెంట్‌కి అందించిన చికిత్స అనంతరం కొన్ని వారాలకి పూర్తిగా కోలుకోవడం జరిగిందన్నారు. ప్రెస్ మీట్‌లో యశోద హాస్పిటల్ వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం

**- మొలుగూరి కిషోర్**




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, కేవలం బీజేపీ మాత్రమే పెద్దపీట వేసిందని బీజేపే ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మొలుగూరి కిషోర్ అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ భారత ప్రధాని చేయని విధంగా నరేంద్ర మోడీ బీసీ కమిషన్ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేశారన్నారు. బీసీ సామాజిక వర్గానికి ఎక్కువ సీట్లు ఇచ్చిన ఘనత బీజేపీకి దక్కుతుందన్నారు. బీసీ సామాజిక వర్గం బీజేపీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా తెలంగాణలో బీసీ సీఎం నిర్ణయం హర్షనీయమన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. గత 50 సంవత్సరాల నుంచి రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి లేని లోటు బీజేపీ పూరిస్తున్నానన్నారు.

## తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రీతి రిచర్డ్స్‌కు చోటు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తన చుట్టూ నిత్యం చూస్తున్న ప్రకృతి, జీవరాశులనే తన కలంతో రాస్తూ అద్భుతమైన కవితలు రాస్తున్న కరీంనగర్‌కు చెందిన ప్రీతి రిచర్డ్స్ తాజాగా తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదు అయింది. ఈ మేరకు అవార్డు అందుకున్నారు. గతంలో కూడా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ నోబల్ అవార్డుకు ఎంపికైంది. చిన్నప్పటి నుంచి తాను చూస్తున్న ప్రకృతి, జీవ రాశులు, ప్రజల యొక్క జీవన విధానాలను నిశితంగా పరిశీలించి పాఠశాల స్థాయి నుంచే కవితలు రాయడం మొదలు పెట్టింది. తన ఆసక్తిని గమనించి తల్లిదండ్రులు ప్రోత్సహించడం జరిగింది. ఇండియాతో పాటు మలేషియా, సింగపూర్, బంగ్లాదేశ్ కాపీరైట్స్‌ను కూడా సంపాదించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బుక్ పాటు విత్తనాలు పంపి మొక్కలు పెంచేలా ప్రోత్సహించినందుకు తాజాగా తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రీతి రిచర్డ్స్ పేరు నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## ఎన్నికల ప్రచార ఎల్ఈడీ స్క్రీన్‌పై దాడి

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఎల్ఈడీ స్క్రీన్‌పై దాడి చేసిన ప్రభుత్వ టీచర్‌పై కేసు నమోదు అయింది. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురం గ్రామంలో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ ప్రచారం నిర్వహించేందుకు ఎల్ఈడీ స్క్రీన్‌లతో కూడిన వాహనాన్ని నిలిపారు. గంగుల కమలాకర్‌కు ఓటేయాలంటూ ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రచారం కార్యక్రమం జరుపుతున్నారు. ఈ క్రమంలో స్క్రీన్‌పై మంత్రి గంగుల కమలాకర్ ఫోటో రాగానే శ్రీరామోజు జగదీశ్వరా చారి అనే ప్రభుత్వ టీచర్ తన చెప్పుతో స్క్రీన్‌పై కొట్టి దుర్భాషలాడాడు. ఈ మేరకు గ్రామానికి చెందిన ఆరె ప్రశాంత్ కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు టీచర్ జగదీశ్వరాచారిపై ఐపీసీ సెక్షన్ 290బి, 290, 504 సెక్షన్‌లలో కేసు నమోదు చేశారు.



# సంక్షేమ పథకాలే.. బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష.

- పాడి కౌశిక్‌రెడ్డి
జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),




ప్రభాతవార్త:
భారత దేశంలోని ఏ రాష్ట్రంలో లేని ప్రజాసంక్షేమ పథకాలు అమలవుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్న విషయం. ప్రతి భారతీయునికి తెలిసిన విషయమేనని, మన రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు చేపట్టిన సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని, అమలు చేస్తున్న తీరు ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని, ఈ ప్రజాసంక్షేమ పథకాలే.. రేపు మూడోవసారి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టబోతున్నాయని విప్, ఎమ్మెల్సీ, అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాలలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సుడిగాలిలా పర్యటిం చారు. మర్రిపల్లి గూడెంలో గౌడ సామాజికవర్గానికి చెందిన వందలాది మంది గీత కార్మికులు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీణవంక మండలంలో పలు అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మృతి చెందిన కుటుంబాలను బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో గత రెండు మాసాలుగా 5మండలాల పరిధిలో అన్ని వర్గాల .ప్రజలను కలుసుకోవడం జరిగిందని, ప్రజల ఆధారణ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలు ఎంతగానో సంతృప్తిగా ఉన్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, దళితబంధు, రైతు భీమీ, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, వృద్యాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, కెసిఆర్ కిట్, 24గంటల ఉచిత కరెంట్, గృహాలక్ష్మి పథకాలు ఇప్పటికే కేసిఆర్ అమలుతీరుపై అన్ని వర్గాల ప్రజలు కన్న కొడుకులా, ఆయన ప్రభుత్వాన్ని ఆధారిస్తున్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేస్తూ, ప్రతి మహిళకు 3000రూపాయలు ఎన్నికల అనంతరం ఇవ్వబోతున్నట్లు కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 5లక్షల నుండి 15లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి 5లక్షల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గడిచిన 10సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల వల్ల కుంటలు, చెరువులు శాశ్వత రిజరా ్వయర్‌లుగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామంలో ప్రతి ఎకరం భూమి ఖరీఫ్, రబీ సీజన్‌లలో సమృద్ధిగా పంటలు పండుతున్నాయన్నారు. రైతుల రెండుసార్లు రుణమాఫీ ప్రభుత్వానికి ఎంతో పేరు ప్రతిష్టతలు తెచ్చిందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని 5మండలాలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో వేలాకోట్ల రూపాయలతో జరిగిన అభివృద్ధి పనులు ప్రజల ముంగిట కనిపిస్తున్నాయని, ఆ అబివృద్ధి పనులే బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని కౌశిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ బాధ్యతలు చేపట్టబోతున్నాడని, హుజురాబాద్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటే అభివృద్ధిని ఏకదాటిగా మరింత ముందుకు తీసుకుపోయే అవకాశం ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా సమలోచనలు చేయాలని ఒక్కసారి ప్రజలందరు పెద్ద మనస్సుతో ఆశీర్వదించాలని కౌశిక్‌రెడ్డి అభివాదం చేసారు. ఆయన వెంట సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారయణరావు, ఇంద్రసేనా రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



## చెరువు ఆక్రమణను అడ్డుకున్న గ్రామస్తులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల చెరువులో కొందరు మంగళవారం మట్టి నింపి చెరువు స్థలాన్ని ఆక్రమణకు పాల్పడుతున్నారంటూ గ్రామస్థులు పనులను అడ్డుకున్నారు. ఇప్పటికే చెరువు ప్రాంతం ఆక్రమణకు గురైనా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని, మళ్ళీ కొందరు ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాల నుండి మట్టిని తరలించి చెరువులో పోసి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని వారు నిలదీశారు. ఈ విషయమై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు వారు సమాచారం అందించారు. కాగా రెవెన్యూ అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ కు సమాచారం అందించగా ఆయన చెరువు వద్దకు మట్టీ రవాణను అడ్డుకున్నారు. గ్రామస్థుల కోరిక మేరకు అప్పటికే చెరువులో నింపిన మట్టిని కూడా వెంటనే తొలగించాలని వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ సంబంధిత వ్యక్తులను ఆదేశించారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని కొత్తపల్లిలో దివంగత మాజీ భారత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని కొత్తపల్లిలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ అభ్యున్నతి కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఇందిరా గాంధీ భారత దేశ గొప్ప ప్రధానులలో ముందు వరుసలో ఉండే వ్యక్తి, మహిళలకు ఆదర్శంగా ఉన్న వ్యక్తి చాలా గొప్ప గొప్ప నిర్ణయాలు తీసుకువచ్చి దేశ ప్రజలకి ఎన్నో లాభాలు చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు గొట్టే ప్రభుదాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటి ఉపాధ్యక్షుడు పోతుల శ్రీనివాస్, కమిటి ముఖ్య సలహదారులు పందిళ్ళ శంకర్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు ఆదర్శనీయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ గరీబ్‌హఠావో, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయం, హరిత విప్లవం, 20 సూత్రాల పథకం లాంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. అనంతరం మండలంలోని రాచపల్లి, శ్రీరాములపల్లె గ్రామాలకు చెందిన యువకులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలె రామారావు, మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు కోడం రమ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, వంగ రామకృష్ణ, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ కొనియాడారు. మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ అభ్యున్నతి కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. హరిత విప్లవం, 20 సూత్రాల పథకం లాంటి ఎన్నో ప్రజాకర్షక పథకాలను చేపట్టిన మహానేత ఇందిరా గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, బిసి సెల్ అధ్యక్షులు కొండ రమేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఇనుగాల సునిత, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్, నాయకులు తౌటం రవీందర్, బాలసాని రమేష్, విష్ణుదాస్ వంశీ, దేశిని ఐలయ్య, పోడేటి బిక్షపతి, భాషబోయిన రమేష్, కొండపాక మనీష్, కుమ్మరి ప్రశాంత్, కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి జయంతి వేడుకలు..

కమలాపూర్, ప్రభాత వార్త:

ధన్వంతరి జయంతి వేడుకలను కమలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అన్ని వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో ఆయన చేసన సేవలు మరువలేనివని తెలిపారు. ధన్వంతరి జయంతి వేడుకల నిర్వహణ సందర్భంగా ఆయుర్వేదం ప్రతి ఒక్కరికి ప్రతి రోజు అనే కార్యక్రమ నిర్వహణలో భాగంగా జాతీయ ఆయూష్ కమీషన్ ఆదేశముల మేరకు అనంత లక్ష్మి, ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలోని, ప్రసూతి తంత్ర, స్త్రీ రోగ విభాగానికి చెందిన ఇంచార్జ్ విభాగ అధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శ్రీదేవి, డా. పర్వీన్, వైద్య అధికారి లచే హన్మకొండ, రెడ్డిపురం, విజయలక్ష్మి కాలనీలోని 50 మంది రుద్రమదేవి మహిళా పరపతి సంఘం సభ్యులకు బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కు సంబంధించిన వైద్య సమస్యలపై అవగాహన కల్పించనైనది. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన మర్రిపల్లి గూడెం గౌడన్నలు

కమలాపూర్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామ గౌడ కులస్థులు మంగళవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మర్రిపల్లి గూడెం గ్రామ గౌడ కులస్థులు అందరూ ఏకతాటిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ పేద ప్రజలకు శ్రీరామరక్షగా ఉందని అన్నారు. గౌడన్నల కోసం భీమా పథకంతో పాటు ద్విచక్ర వాహనాలు కూడా అందించిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వైన్స్ టెండర్ లలో కూడా గౌడ్ లకు ప్రత్యేక కేటాయింపు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కేసీఆర్ కారణమ య్యాడ న్నారు. ప్రజలంతా అండగా ఉండి మరోసారి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పులి నాగరాజు, సర్పంచ్ కిరణ్ మై, విజయ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్, సీనియర్ నాయకులు, 400 మందికి పైగా గౌడన్నలు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## పూటకో మాట మాట్లాడే కాంగ్రెస్ నాయకులను నమ్మవద్దు

**- సింగరేణి మనుగడ కెసిఆర్‌తోనే సాధ్యం**
**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పూటకో మాట మాట్లాడే కాంగ్రెస్ నాయకులను నమ్మవద్దు రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పరిధి వకీలుపల్లి సమీపంలో ఆయన ప్రజా అంకిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలుసుకొని పేరుపేరునా పలకరించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియాలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. మార్లుపేర్ల సవరణ మినహా సాధారణ ఎన్నికలలో, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి కెసిఆర్, టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత నెరవేర్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోగొట్టిన వారసత్వ ఉద్యోగ హక్కును మెడికల్ ఇన్‌వాలిడేషన్ పేరుతో తిరిగి పునరుద్ధరించడం జరిగిందని అన్నారు. సింగరేణి కార్మికులు దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులతో సమానమని, వారి ఐటి రద్దు కోసం అసెంబ్లీలో తీర్మాణం చేసి, కేంద్రానికి పంపిస్తే, బిజెపి ప్రభుత్వం దానికి ఆమోద ముద్ర వేయలేదని అన్నారు. నియోజక వర్గంలో గత పాలకులు ఎవరూ చేయని అభివృద్ధిని చూసి చూపించానని, సింగరేణి సిఅండ్ఎండితో మాట్లాడి పోతనకాలనీ, యైటింక్లయిన్‌కాలనీ మధ్య బ్రిడ్జీ నిర్మాణం, వెజిటెబుల్ మార్కెట్, కమ్యూనిటీ హాల్, ఆర్ఓ ప్లాంట్ వంటి మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. సింగరేణి మనుగడ సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రం సిఎం కెసిఆర్‌ను మూడవసారి, రామగుండంలో తనను రెండవ సారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మూల విజయారెడ్డి, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు జాహిద్ పాషా, బానాకర్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో వకీలుపల్లి గని యువ కార్మికులు సుజిత్ రెడ్డి, పాల్, రవి కుమార్, శ్రావణ కుమార్, దీక్షత్, జంపన్న, వెంకటేష్, రాజేశ్వర్, తిరుపతి, ఆజాద్, వినోద్, సుభాష్, శ్రావణ్, రాజ్‌కుమార్, తిరుపతి తదితరులున్నారు.

## నేను రౌడీనంటూ నాపై దుష్ప్రచారం చేస్తున్నారు

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

పాలకుర్తి, ప్రభాతవార్త.

గెలిచిన, ఓడిన నియోజక వర్గాన్ని పట్టుకొని ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న నాపై లేని పోని దుష్ప్రచారాలు చేస్తున్నారని, నేను రౌడీనంటూ లేని దుష్ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం మండలంలోని బసంతనగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం ఆవరణలో జరిగిన చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ తాను గత మూడు పర్యాయాలుగా ఓటమిని భరించుకుంటూ ప్రజల పక్షాన పోరాడుతున్నానని, గెలుపుతో సంబంధం లేకుండా నియోజక వర్గాన్ని అంటి పెట్టుకొని ఉంటున్నానని, అలాంటి నాపై తన ప్రత్యర్థులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలను మీరు నమ్ముతున్నారా అని ఆయన కార్మికులను ప్రశ్నించారు. వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని, మోపుతున్న నిందలను తిప్పికొట్టాలని ఆయన కార్మికులకు సూచించారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే ఈ ప్రాంత బిడ్డగా కార్మికుల కష్ట సుఖాలు తెలిసిన వాడిగా నియోజక వర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, రైతులకు మేలు జరిగే విధంగా పోరాటం చేస్తానని, ప్రతీ వర్గానికి న్యాయం జరిగే విధంగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తానని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేశోరాం సిమెంట్ గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న దాడి మహేష్ మక్కాన్‌సింగ్ చేతుల మీదగా కండువా మార్చుకున్నారు. అలాగే పాలకుర్తికి చెందిన చిప్ప ప్రవీణ్, నగునూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారితోపాటు పలువురు కార్మికులు కాంగ్రెస్‌లో చేరికయ్యారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, కేశోరాం సిమెంట్‌గుర్తింపు కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. కాగా మరో వైపు సోమవారం రాత్రి జయ్యారంకు చెందిన ఎంపిటిసి గంగాధర రమేష్ కూడా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు సూర సమ్మయ్య, పాత రవీందర్, తలారి శంకర్, చిలగాని రాజేశం, గద్దల మహేందర్, కన్నం సంపత్, తువ్వ సతీష్ తదితరులున్నారు.



## బిజెపికి ఓటు వేసి మహిళా నాయకత్వాన్ని గెలిపించండి

**- బిజెపి రామగుండం అభ్యర్థి కందుల సంధ్యారాణి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి మహిళా నాయకత్వాన్ని గెలిపించాలని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి కోరారు. ఈ సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీలోని, పోతనకాలనీలోని దుర్గామాత ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి అధిష్టానం తనపై నమ్మకంతో రామగుండం నియోజక వర్గ అభ్యర్థిగా ప్రకటించిందని, ఈ మేరకు బిజెపి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా గెలిపిస్తే మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతోపాటు నియోజక వర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తొలి మహిళా అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని, మహిళలను సంధ్యారాణి కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలతోపాటు బిజెపి సీనియర్ నాయకులు ముకిరి రాజు, శశి కుమార్, ఆకుల కుమార్, కండే సాగర్, ఎండి.పాషా, గుండ్రాతి మల్లయ్య, లింగయ్య నాయక్, ప్రసాద్ గౌడ్ తదితరులున్నారు.

## ఓటు వినియోగం పై కళాబృందం చే అవగాహన

ఓదెల, ప్రభాత వార్త:

స్వేచ్ఛయుత వాతావరణం వినియోగించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఓదెల మండల కేంద్రంతో పాటు పోత్కపల్లి గ్రామంలో బుధవారం కలజాత బృందంచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఓటును వినియోగించుకోవడంలో ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దంటూ వారికి పాటలతో చైతన్యం కలిగించారు.



## ఎల్ఐసి ఏజంట్లను కలిసి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరిన మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ఎల్ఐసి కార్యాలయంలో మంగళవారం ఎల్ఐసి ఏజంట్లను రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిశారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదానీ, అంబానీలకు కట్టబెట్టిన ఎల్ఐసిని ప్రైవేట్ పరం కానీయబోమనిఅ న్నారు. ఈ ప్రాంత బిడ్డగా పోరాటం చేస్తున్న తనకు చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులున్నారు.

## ఎఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఎఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యూనియన్ ఆర్జీ 2 ఏరియా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, బ్రాంచి ఉపాధ్యక్షులు బి.అన్నారావు మాట్లాడుతూ 103 సంవత్సరాల క్రితం ముంబాయి నగరంలో అక్టోబర్ 31న లాల లజపతి రాయ్ అధ్యక్షతన భారత దేశంలో మొట్టమొదటి యూనియన్ ఎఐటియుసిని స్థాపించడం జరిగిందని అన్నారు. కార్మికుల హక్కులు మొదటి నుంచి సాధిస్తూ ముందంజలో ఉన్న ఎఐటియుసి యూనియన్‌ను రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర తిరుపతి, ఎన్.వెంకటేవ్వర్లు, ఎజ్జ రాజయ్య, తౌటం రాజసాగర్, ఎం.మహేందర్, పోషన్న, సాగె కృష్ణ, ఎం.కుమారస్వామి, శ్రీనివాస్, సిహెచ్.మహేందర్, రాజేంద్ర ప్రసాద్, కొమురయ్య, రాయమల్లు తదితరులున్నారు.

## ఉద్యోగ విరమణ సన్మానం

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని ఈసాలతక్కళపల్లి పశు వైద్య ఆసుపత్రికి చెందిన ఆఫీస్ సబ్ ఆర్డినేట్ డి.ఎల్లయ్య మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన గౌరవార్థం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశువైద్య శాఖ అసోసియేషన్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ఈ సందర్భంగా సన్మాన గ్రహీతను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగికి విరమణ సహజమని, ఎల్లయ్య ఈ ప్రాంతంలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించి అందరి మన్ననలు పొందారని అన్నారు. ఈకార్యక్రమంలో మంథని, గోదావరిఖని ఎడిలు రామస్వామి, సంపత్ రావుతోపాటు పశు వైద్య అధికారులు తాజ్, దుర్గా ప్రసాద్, కల్యాణి, కమలాకర్, రఘుపతి రెడ్డితోపాటు సర్పంచ్‌లు జగన్, మల్లెత్తుల శ్రీనివాస్ తదితరులున్నారు.

# పచ్చటి తెలంగాణలో చిచ్చు పెడుతున్న కాంగ్రెస్

**-బిఆర్ఎస్ ఆదారణ చూసి ఓర్వలేని నాయకులు**
**-బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



కొట్లాడి తెచ్చుకున్న పచ్చని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చిచ్చు పెడుతుందని బిఆర్ఎస్ శాసనసభ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఆరోపించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా అదారణ చూసి ఓర్వలేక నాయకులు చిచ్చుపెడుతున్నారని అన్నారు. దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. విపక్షాలకు తెలంగాణ ప్రజలకు సిఎం కెసిఆర్ ఎప్పటి నుంచో చెప్పుతున్నారని అనేకసార్లు ఆవేదన కూడా వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి బిజెపి నేతలు బండి సంజయ్ అరవింద్ ఈటేల రాజేందర్ తదితరుల మాటలు చేతలు ఏమాత్రం బాగులేవని విద్వేశ దోరణితో సమాజాన్ని విషపూరితం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి కెసిఆర్ 13 ఏండ్లు పూతం ఇచ్చారని రాష్ట్రాన్ని సాధించి శాంతియుతంగా 10 ఏండ్లు పరిపాలన చేశారని తూట పేలకుండా కర్ఫ్యూ రాకుండా అనేక అలజడులతో అతలం కుతలం అయిన తెలంగాణను కాపాడినాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ, ఎంపిపి చిలుక రవీందర్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, జిల్లా కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు, మాజీ జడ్పీటీసీ ఇప్పనపెల్లి సాంబయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు మాదూరి శ్రీనివాస్, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, కొత్తూరి మహేష్, మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ

రామడుగు ప్రభాతవార్త:



ఈనెల 21న హైద్రాబాద్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన బెంచ్ ప్రెస్ పోటీలలో గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థి వేముజల వివేక్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థి వివేక్‌ను పూలబోకే అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్‌పై విడుదలతో సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రాబాబు నాయుడుకు బెయిల్ లభించడంతో చొప్పదండి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జంగం అంజయ్య ఆధ్వర్యంలో బాణ సంచా పెల్చి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా ముఖ్యమంత్రి జగన్ ఫసలేని కేసులతో తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడును 53 రోజులుగా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారని అన్నారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ టిసిసెల్ నాయకులు విడభూపతి, గంగాధర వార్డు సభ్యులు పొన్నం తిరుపతిగౌడ్, పట్టణఅధ్యక్షులు సాగర్, నాయకులు నెల్లి కనుకయ్య, వెల్మ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ సంస్థానాల విలీన పితమహుడు సర్దార్ వల్లాబాయ్ పటేల్

**- యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కాల కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:



స్వదేశీ సంస్థానాలను విలీనం చేసిన పితమహుడు సర్దార్ వల్లాబాయ్ పటేల్ అని యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ముల్కాల కుమార్ అన్నారు. ఈ మేరకు సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని రెవెల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞను చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. బ్రిటీష్ వారి విభజించు పాలించు ప్రాతిపాదికపై 1947లో సిద్ధించిన భారత స్వాతంత్ర్యం 365 స్వదేశీ సంస్థనాలకు స్వయం నిర్ణయాధికారం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, విజయలక్ష్మి, అరుణశ్రీ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతి సేవకు వెళ్లిన జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు

చొప్పదండి ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవలను అందించడానికి చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ నిర్వహణలో కొనసాగుతున్న జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించడానికి తిరుపతికి వెళ్లారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు 90 మంది చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయంలో పూజలను నిర్వహించుకుని ఆలయ అర్చకుల ఆశీర్వచనాలను తీసుకుని తిరుపతికి పయానమయ్యారు. ఈ మేరకు మొదటి బృందంలో గాజుల రాజ్‌కుమార్, గుర్రం మంగ, ఈ నెల 31న దండె రమాదేవి, గుర్రం రమాదేవి రెండు బృందాలు నవంబర్ 7న గాజుల రమాదేవి, గుర్రం జయప్రద బృందం, నవంబర్ 11న దండె రవీందర్ బృందం తిరుపతి సేవకు వెళ్లనున్నాయి. మొత్తం 90 మందికి పైగా వారి సేవలను మూడు బృందాలుగా అందించనున్నారు. వీరికి జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు ఆశీర్వచనాలను అందజేశారు.

## తన విద్యుత్ మీటర్ ఇప్పించాలని ఎస్ఇ కి ఫిర్యాదు

చొప్పదండి ప్రభాతవార్త:



తన విద్యుత్ మీటర్‌ను విద్యుత్ శాఖ సిబ్బంది వేరే వారికి కేటాయించారని తన విద్యుత్ నెంబరును తనకు ఇప్పించాలని ఒక బాదితుడు విద్యుత్‌శాఖ ఎస్ఇ కి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు వెదురుగట్ట గ్రామానికి చెందిన పంతంగి పర్వయ్య తన పాత ఇంటికి 2000 సంవత్సరంలో విద్యుత్ మీటర్‌ను తీసుకున్నారు. విద్యుత్ అధికారులు మీటర్ సర్వీసు నెం. 20708 00924 కు కేటాయించారు. కాలక్రమేణ ఆ ఇంటిలో పాత ఇల్లు కూలిపోవడంతో విద్యుత్‌శాఖలో పనిచేసే తాత్కలిక ఉద్యోగి సదరు మీటరు నెంబరును కేటాయించడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు 2000 సంవత్సరం తాను దరఖాస్తు చేసుకున్న అనుమతి పత్రాలను చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారనిఅన్నారు. ప్రస్తుతం వెదురుగట్టలోని ఓ ఇంటిలో ఈ నెంబరు 2010 నుండి నిర్వహిస్తున్నారని తెలిపారు. తక్షణమే విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకుని తన మీటర్ ఇప్పించి న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.

## ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

జూలపల్లి, ప్రభాతవార్త :



ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు, ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. గరిబ్ హటావో అనే నినాదం తీసుకొని నిరుపేదలకు ఇండ్లు, కుడ, గుడ్డ తీసుకువచ్చి ఈ పథకాన్ని అమలు చేసిన ఇందిరాగాంధీ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వారికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఇందిరాగాంధీ, వీరి యొక్క అడుగుజాడల్లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని రాష్ట్రంలో ను కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలని పెద్దపల్లి అభ్యర్థి చింతకుంట విజయరమణరావు ని భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త కష్టపడాలి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లోక జలపతిరెడ్డి, పోట్టాల శంకరయ్య, మానుమండ్ల శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షులు సిరికొండ కొమురయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి పకీర్, చొప్పరి సంతోష్, కొప్పుల శ్రవణ్, ఎండి అజ్జు, చింతమల్ల రాములు, నెరువట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సుంకె దీవేన చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దీవేన నిరుపేద మృతురాలి కుటుంబానికి చేయూతనందించారు. ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంధ గ్రామము మల్లన్నపల్లికి చెందిన దుర్గం పూజ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి యాబై కిలోల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జాడి లస్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దుర్గం పద్మ, బిఆర్ఎస్‌వై నియోజకవర్గ ఉపాధ్యాక్షులు భక్తు విజయ్‌కుమార్, బిఆర్ఎస్‌వై ప్రధాన కార్యదర్శి బండారి సంపత్, నాయకులు భక్తు తిరుపతి, భక్తు లస్మయ్య, భక్తు సాగర్, బండారి మల్లయ్య, భక్తు లచ్చయ్య, భక్తు శంకర్, నారాయణ, గోల్లె రాజ్యలక్ష్మి, పైడి మధునమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

# జోగాపూర్‌లో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ హాజరై గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30నాడు ఎమ్మెల్యే ఎన్నికలు జరుగబోతున్న నేపథ్యంలో మీ బిసి బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని, ఆదరించి చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గడిచిన పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ చేతిలోనే అధికారంలో ఉన్నప్పటికీ కూడా అభివృద్ధి గురించి పట్టించుకోని వాళ్లు ఇప్పుడు ఎన్నికల ముందు జిరాక్స్ పేపర్ చేతుల్లో పెట్టి వివిధ కుల సంఘాల పెద్దలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు. అధికారంలో ఉన్న లేకున్న ప్రతి రోజూ ప్రజల మధ్యలో మీ బిడ్డగా ఉన్నానని అన్నారు. జోగారావు చెరువు, మల్యాల మధ్యలో పంపులు 2009 కంటే ముందు మనం ప్రాజెక్ట్ నిర్మాణం చేసుకుంటే వాటి ద్వారా మన రైతులు



పొలాలకు ఉప కాలువల ద్వారా నీళ్ల తీసుకు రావడం కూడా చేతగాని బిఆర్ఎస్ ప్రభుత్వం మనకు అవసరమా అని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిధులు కెసిఆర్ కుటుంబానికి, నీళ్లు కెసిఆర్ ఫాం హౌస్‌కు, నియమకాలు కెసిఆర్ కుటుంబంలో ఐదుగురికి వచ్చాయని అన్నారు. కొందరు వ్యక్తులు మన ప్రాంతానికి వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి వాళ్లకి ఓటు వేయకుంటే పెన్షన్లు రావని భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, కానీ కవిత, వినోద్ కుమార్‌లు పార్లమెంట్ సభ్యులుగా ఓడిపోయిన మీ పెన్షన్లు ఆగాయా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, ఉప సర్పంచ్ గుంట మల్లేశం, కో ఆప్షన్ సభ్యులు మ్యాకల పర్శ రాములు, మాజీ సర్పంచ్ నాగం రాయమల్లయ్య, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, గొట్టె ప్రభాకర్, పులి సత్యం, వెల్పుల దేవస్వామి, బొజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, ఎండి.నలీం, వరికెల ముకుందం, చింతం శంకరయ్య, నాగం గణేష్, నాగం మురళీ, పోతుగంటి రంజిత్, దూది శ్రీనివాస్, గద్దరాశి రాజు, వేముల శ్రీను, సంతపురి బాలు, ముత్యాల కృష్ణహరి, మెరుపుల రాజేందర్, అయోధ్య పుట్టయ్య, శ్రీనివాస్, రాజు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.

# రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చరమ గీతం పాడాలి

**- గడప గడపకు కాంగ్రెస్ ప్రచారంలో ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చరమ గీతం పాడాలని కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేముల వాడ పట్టణంలోని సాయి నగర్, బోనలవాడ, కోరుట్ల బస్టాండ్ ఏరియాల్లో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, బడుగు, పేద, బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని విశ్వసిస్తున్నారని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రైతు భరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ.15వేలు, మహిళలకు రూ.2500, గ్యాస్ సిలిండర్ 500, విద్యుత్ 200 యూనిట్ల



వరకు ఉచితంగా ఇస్తామని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతోపాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్, రైతు కూలీ కింద రూ.12వేలు వెంటనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగె స్వామి యాదవ్, తూం మధు, రాకేష్ తదితరులున్నారు.

# తంగళ్ళపల్లిలో మంత్రి కెటిఆర్‌కు బాబాజీ కాలనీవాసుల సంపూర్ణ మద్ధతు

**- కెటిఆర్ నామినేషన్ ఖర్చుల కోసం 1016 రూపాయలటు ఎంపిపి పడగల మానసకు అందజేత**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీవాసులు అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కెటిఆర్‌కు సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నట్లు ఏకగ్రీవ తీర్మాణం చేసి బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో కెటిఆర్ నామినేషన్ ఖర్చుల కోసం 1016 రూపాయలు ఎంపిపి పడగల మానసకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కెటిఆర్‌ను లక్షకు పైగా మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మంత్రి కెటిఆర్‌తోనే సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం బాబాజీ కాలనీవాసులు మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మంత్రి కెటిఆర్‌కు అండగా ఉండి, కారు గుర్తుకు ఓటు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస రాజు, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త సంతోష్, గ్రామ అధ్యక్షులు బండి జగన్, బాబాజీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడకు మద్ధతు తెలిపిన నాయీ బ్రాహ్మణ సోదరులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవ స్థానం రెండవ కల్యాణ కట్టలో పని చేస్తున్న సుమారు 50 మంది నాయీ బ్రాహ్మణ సోదరులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావును వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్ధతు చల్మెడకు ఉంటుందని ఏకగ్రీవ తీర్మాణం చేసి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజుల సమక్షంలో తీర్మాణ పత్రాన్ని చల్మెడకు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పెద్దపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కల్యాణం లక్ష్మణ్, కోశాధికారి వెలివాల తిరుపతి, సహాయ కార్యదర్శులు గడ్డం తిరుపతి, గడ్డం నరేష్, ఒరగంటి శ్రీశైలం, సూత్రం శ్రీనివాస్, సావనపల్లి కమలాకర్, ప్రదీప్, శ్రీనివాస్, నవీన్, రాజేందర్, వాద్నాల తిరుపతి, అనిల్, గంధం శ్రీనివాస్, సాయిరాం, పసునూరి తిరుపతి, సంపేట బాలాజీ, సాయి తదితరులున్నారు.



# తాడూరులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం

**- గడప గడపకు ఆరు గ్యారెంటీ పథకాలు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని తాడూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి అండగా నిలవాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటూ ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. అనంతరం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరా నగర్‌లో ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మూడపల్లి వార్డు సభ్యులు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మూడపల్లి గ్రామ 6వ వార్డు సభ్యులు సంటి ప్రశాంతి నవీన్ తన బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతో విసుగు చెంది ఆ పార్టీకి రాజీనామా చేశామని అన్నారు. అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన అభివృద్ధిలో ఎటువంటి మార్పు లేదని అన్నారు. గత 60 ఏళ్ల నుంచి అధికారం ఒకే వర్గం తమ గుప్పిట్లో పెట్టుకొని అధికారాన్ని వాళ్లకి ఒక హోదాగా చూశారని అన్నారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలు ఒక్కసారి ఆలోచించి, మన బిసి బిడ్డ అయిన ఆది శ్రీనివాస్‌కి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్‌ను గెలిపించుకొని, వేములవాడను దొరల పాలన నుంచి విముక్తి కలిగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాణాల రవీందర్, మ్యాకల పర్శ రాం, పెంట శ్రీకాంత్, వట్టిమల్ల మోహన్ తదితరులున్నారు.

# అభివృద్ధి చేశాను మరొక్కసారి ఆదరించండి-మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త : నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మరోసారి ఆదరించి ఎమ్మెల్యే గెలిపించాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్నారం, లలితాపూర్, దేవంపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావుతో కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ఇంటింటా చేపట్టారు. ముందుగా అన్నారం గ్రామంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్, జివి.రామకృష్ణారావుకు మహిళలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మవద్దన్నారు. నియోజకవర్గ ప్రజలు తమకు సంపూర్ణ మద్దతు తెలిపుతూ ఎన్నికల్లో కారు



గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జివి.రామకృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మూడవసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిదన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు కిషన్,కొండయ్య, బిఆర్ఎస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఆరెల్లి సాయి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన ఆరెల్లి సాయికుమార్‌గౌడ్‌ను నియమించినట్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నానియమాకానికి సహకరించిన యూత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాహుల్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, మండల కాంగ్రెస్ నాయకులకు సాయికుమార్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చలిగంటి సంపత్, మగ్గి ఒదెలు, రమేష్, సంపత్, రామిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నంచర్ల, నామాపూర్, పెగడపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభివృదిని చూసి బిఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. మెనిఫెస్టో పత్రాలను ఇంటి ఇంటికి ఇస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి సురేందర్ రెడ్డి, ఇరుగురాల ఆనందం, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్ రావు, లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, గోలి జనార్దన్ రెడ్డి, రాజు అంజనేయులు, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, కొమురెల్లి ఆనందం, బాలసాని శ్రీనివాస్ గౌడ్, మేరుగు శ్రీనివాస్, మాదారాపు కర్ణాకర్ రావు, తాటిపాముల రాజు, గండ్ర ప్రవీణ్ రావు, బొమ్మెన స్వామి, చిర్ర రమణకర్, పెద్ది సంతోష్, నాగుల రాజశేఖర్ గౌడ్, గాలిపెల్లి సత్తయ్య,ఒరుగుల రాజేశం, తడకమట్ల శ్రీనివాస్ రెడ్డి, బోగ లక్ష్మీనారయణ, తోడేటి లోకేష్ యాదవ్, బత్తుల ప్రదీప్, బొమ్మెన సుధాకర్, జమున, పద్మ, గంగవ్వ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ సమైక్యతలో భారతదేశ స్వాతంత్ర అనంతరం 562 స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో కలపడానికి చేసిన విశేష కృషిని కొనియాడారు. విద్యార్థులు కూడా భారతదేశ సమగ్రతకు సమైక్యతకు పాటుపడాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు వారి ఆశయాలను విద్యార్థులకు వివరించారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులంతా భారతదేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపక బృందం ధర్మపురి, బిక్షమయ్య, విజయలతో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండలం కొళ్లమద్ది, శ్రీగాధ గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అప్పటిపూర్తి మాయమాటలతో ముందుకు వచ్చే పార్టీ నాయకులను నమ్మకుండా అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామీగా నిలిపిన బీఆర్ఎస్ పార్టీకి ఓటేయ్యాలని ఆయా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, సీనియర్ నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, వంగ సురేందర్‌రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, గంధ్యాడపు రాజు, కమ్మరి రాజరాం, జంగంపల్లి శేఖర్‌గౌడ్, చేరాల వెంకటస్వామిగౌడ్, చేపుల మల్లేశంలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వాగేశ్వరీలో జాతీయ ఐక్యత దినోత్సవం

తిమ్మాపూర్,ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లుగా కళాశాల జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వల్లభాయ్ చరిత్రను వివరించారు. అలాగే జాతీయ సమైక్యతను కాపాడాలని ప్రతిజ్ఞతో పాటు జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సి.హెచ్ ప్రకాశ్‌రెడ్డి, వి.వినోద్, ప్రిన్సిపాల్ సి.హెచ్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేందర్, జూనియర్ ఆసిస్టెంట్ మనోహర్, కార్యదర్శి హేమంత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పెగడపల్లిలో ఇందిరా గాంధీ వర్ధంతి

పెగడపల్లి - ప్రభాతవార్త : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రధానిగా దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మార్కెట్ కమిటి మాజీ మండల అధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయ భాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, నాయకులు ఆకుల విష్ణు, మద్దెల సుధీర్, చెట్ల కిషన్, బైరి రాజు, గర్వంద రమేష్ గౌడ్, కొండ రామగౌడ్, శ్రీదర్ రావు,వంశీధర్ రావు, మల్యాల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. మంగళవారం పెగడపల్లిలో వాహన తనిఖీలు నిర్వహించారు. మండలంలోని నంచర్లలో పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఎన్నికలలో నగదు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం లచ్చయ్య అనారోగ్యంతో పది రోజుల క్రితం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని సోమవారం జడ్పి మాజీ చైర్ పర్సన్ తుల ఉమా పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈమె వెంట మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, బిజెపి నాయకులు మొకేలే విజేందర్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా నిలుస్తున్న మంథని నియోజకవర్గం









**- 15సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 12సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు**

**- సోషలిస్టు, టిడిపి, బిఆర్ఎస్ అభ్యర్థులు ఒక్కోసారి గెలుపు**




**మంథని - ప్రభాతవార్త :** ఉమ్మడి కరీంనగర్‌జిల్లాలోనే మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. భౌగోళికంగా చాలా వీస్తీర్ణంతోఉన్న మంథని నియోజకవర్గం దట్టమైన అటవీ ప్రాంతంతో పాటు గోదావరి మానేరునది పరివాహంతో పాటు త్రివేణి సంగమం కాళేశ్వరం పుణ్యక్షేత్రం ఉన్న మంథని నియోకవర్గంలో 1952 నుండి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో నేటికి 13సార్లు కాంగ్రెస్ పార్ట అభ్యర్థులు విజయం సాధించగా కేవలం మూడు పర్యాయాలు మాత్రమే ఇతర పార్టల అభ్యర్థులు విజయం సాధించారు. మంథని ప్రాంతం నుండి ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వారిలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, ఉమ్మడిరాష్ట్ర మంత్రులుగా కొనసాగారు. 1952లో తొలిసారిగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గులుకోట శ్రీరాములు సోషలిష్టు పార్టీద్వార పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి రఘునాథ్‌కాచేపై విజయం సాధించారు. తరువాత 1957లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పివి నరసింహారావు కాంగ్రెస్ అభ్యరి ్థగా పోటీచేసి విజయం సాధించారు. కాగా వరుసగా పివి నరసింహారావు నాలుగు పర్యాయాలు మంథని నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్ట అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. తరువాత 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఎమ్మెల్యేగా విజయం సాధించటంతో పాటు 1985,1989లో జరిగిన ఎన్నికల్లో కూడ శ్రీపాదరావు కాంగ్రెస్ అభ్యర్తిగా పోటీచేసి విజయం సాధించారు. 1994లో తెలుగుదేశం ప్రభంజనలంలో శ్రీపాదరావు తెలుగుదేశం అభ్యర్థి ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల రాంరెడ్డి చేతిలో ఓటమపాలైనాడు. అనంతరం మాజీ స్పీకర్ శ్రీపాదరావు హత్య అనంతరం అతని తనయుడు శ్రీధర్‌బాబు 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుధేశం అభ్యర్థి రాంరెడ్డి పై విజయం సాధించారు. తరువాత వరుసగా 2004, 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. 2014లో మంథని పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి పుట్ట మధు చేతిలో శ్రీధర్‌బాబు ఓటమి పాలు కాగా పుట్ట మదు విజయం సాధించాడు. తరువాత 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు కాం గ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు చేతిలో ఓటమి పాలైనాడు. మొత్తం 15సార్లు మంథని నియోజకవరా ్గనికి అసెంబ్లీ ఎన్నికలు జరుగగా 12సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. కాగా 1952లో తొలిసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సోషలిస్టు పార్ట అభ్యర్థి గులుకోట శ్రీరాములు, 1994 తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చందుపట్ల రాంరెడ్డి, 2014లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి పుట్ట మదు విజయం సాధించారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తుంది. భౌగోళికంగా మంథని నియోజకవర్గం చాలా పెద్దదిగా ఉండటంతో పాటు ఎక్కువ అటవీ ప్రాంతంలో నిండి ఉండటంతో ఇక్కడ నాడు పీపుల్స్‌వార్ నర్సల్స్, నేడు మావోయిస్టు ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఇక్కడ అభవృద్ధి పనులు ఇతర నియోజకవర్గంలా ముందుకు సాగలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాల్లో భాగంగా మంథని నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలోకి వెళ్ ్లంది. మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాలు పెద్దపల్లి జిల్లాలోకి వెళ్లగా కాటారం డివిజన్‌లోని కాటారం,మహాముత్తారం. మల్హార్, మహాదేవపూర్, పలిమెల మండలాలు భూపాలపల్లి జిల్లా పరిధిలోకి వెళ్లాయి. ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో మొత్తం 2,30,306 ఓటర్లు ఉన్నారని వీరిలో 1,23,828 మంది మహిళా ఓటర్లు 1,06478 మంది పురుష ఓటర్లు ఉన్నారు. వీరిలో 155 సర్వీసు ఓటర్లు, 20మంది మూడవ రకం జండర్ ఓటర్లు, వికలాంగులు 5,461మంది, 3,015 మంది ఓటర్లు 80సంవత్సరాలు దాటిన వారు ఉన్నారు. 7.144 మంది ఓటర్లు 18-20 సంవత్సరాల వయసు వారు ఉన్నారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో 288 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో మోడల్ పోలింగ్ కేంద్రాలు 5, పిడబ్ల్యూడి పోలింగ్ కేంద్రం 1, మహిళా పోలింగ్ కేంద్రాలు 5, యూత్ పోలింగ్ కేంద్రం 1 ఏర్పాటు చేశారు.

## కమాన్‌పూర్‌లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కమాన్‌పూర మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతూ ఇందరాగాంధీ దేశంలో గరీభీహఠావో నినాదంతో పనిచేశారని బలహీన వర్గాలవారికి ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేశారన్నారు. దేశంలో అన్ని బ్యాంకులను జాతీయం చేయటంతో పాటు ఎల్ఐసిని ప్రభుత్వ రంగ సంస్థగా తీర్చిదిద్దిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు. ప్రతి ఒకకరికి కూడు గూడు గుడ్డ అందించాలనే సంకల్పంతో ముందుకు సాగినట్లు తెలిపారు. ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణాలు వదిలారని ఆయన పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శులు రంగు సత్యనారాయణ, అడెపు రమేష్, గాండ్ల మోహన్, నాయకులు సయ్యద్ అన్వర్, కోలేటి మారుతి, కొంతం శ్రీనివాస్, ఆకుల ఓదెలు, తొగరి అశోక్, కుక్క రవి, జెమినిగౌడ్, కొలిపాక శంకర్, ముత్యం తిరపతి తదితరులుల పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలతో గడపగడపకు మాజీ ఎమ్మెల్యే విజ్జన్న

## గ్రామ గ్రామాన విజ్జన్నకు ఘన స్వాగతం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని చిన్న కొమిర, భీమరంపల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఆరు గ్యారంటీ పథకాలను టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసన సభ సభ్యులు చింతకుంట విజయ రమణ రావు వివరించారు. గ్రామ గ్రామాన మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ రమణ రావు మాట్లాడుతూ.... రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫి, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు



15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పదవులు పొందిన వారికి సన్మానం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌ఫూర్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా స్థాయిలో పార్టీ పదవులు పొందినవారిని మంగళవారం ఘనంగా సన్మానించారు. నూతనంగా కిసాన్‌సెల్ జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమితులైన అడెపు రమేష్, కార్యదర్శి జంగిలి కొమురయ్యతో పాటు బొల్లంపల్లి తిరుపతిగౌడ్, సొప్పరి శ్రీకాంంత్, కోల నరా ్సగౌడ్, తిరుపతి తదితరులకు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర ్యంలో సనా ్మనం చేశారు. ంలో జిల్లా ప్రధానకార్యదర్శులు రంగు సత్యనారాయణ, అడెపు రమేష్, గాండ్ల మోహన్, నాయకులు సయ్యద్ అన్వర్, కోలేటి మారుతి, కొంతం శ్రీనివాస్, ఆకుల ఓదెలు, తొగరి అశోక్, కుక్క రవి, జెమినిగౌడ్, కొలిపాక శంకర్, ముత్యం తిరపతి తదితరులుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాలతో మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో పలు శాఖలపై చర్చ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ మందిరంలో ఎంపిపి రేణుకాదేవి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి వారి నివేదికలు చదవగా... మిషన్ భగీరథ, నీటి సరఫరా సరిగా జరగడం లేదని సంబంధిత అధికారులను ఓదెల ఎంపిటిసి బోడకుంట లక్ష్మి అడగగా పాత ట్యాంక్ కూల్చివేత తర్వాత ఇచ్చిన కనెక్టివిటీ లైనులో నీటి ప్రవాహ ఉధృతి తగ్గడమే దీనికి కారణమని తెలిపారు. సమస్య తొందరగానే పరిష్కారం చేస్తానని వారన్నారు. వ్యవసాయ అధికారి నాగార్జునను రుణమాఫీపై ఎంపిటిసి జీల తిరుపతి వివరణ అడుగగా టెక్నికల్ సమస్యలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఏవో తెలిపారు. హరిపురం సర్పంచ్ గుండేటి మధు, ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ కాల్వ ద్వారా వస్తున్న నీరు కెనాల్ తూములు చెదిరిపోవడంతో మరమ్మత్తు చేయక తూముల ద్వారా కెనాల్ నీరు పొలాలు పారుకుంటూ పోవడంతో రైతులు పొలాలు కోయలేని పరిస్థితి ఉంది కాబట్టి రైతులు నష్టపోకుండా ఆ తూములను అరికట్టాలని చెప్పినా కూడా అధికారుల దాటవేత పై అసహనం వ్యక్తం చేశారు.సాంఘిక సంక్షేమ నుండి నివేదిక చదివిన అధికారులు కులాంతర వివరాలకు ఇచ్చే ప్రోత్సాహకులపై వివరాలు ఇవ్వాలని ఎంపిపి రేణుక దేవి కోరారు. జి. సత్తయ్య, ఎంపివో వాజీద్, ఏవో నాగార్జున, పశు వైధ్యాధికారి కుమారస్వామి, ఆయుర్వేద వైధ్యాధికారిణి కమల కుమారి, కొలనూర్ పిహెచ్‌సి వైద్యులు సంజనేష్, పిహెచ్‌సి వైద్యులు షాహబాజు ఖాన్ రాజమల్లు, నాయక్, ఆర్టీసి అధికారులు రవి కుమార్, పాపారావు, ఎంపిటిసిలు లక్ష్మి, శారద, తిరుపతి, రాగిడి రవీందర్ రెడ్డి, మణెమ్మ శంకర్, కో దామోదర్ రెడ్డి, తెలుసూరి కొమురయ్య, గుండేటి మధు యాదవ్, పత్తి మాలతి, సమ్మిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు సమగ్రతకు మారుపేరు సర్దార్ వల్లభాయ్ పటేల్





**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశ సమైక్యతకు సమగ్రతకు మారుపేరు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సర్దార్ వల్లాభాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఐడివోసిలో వివిధ శాఖ అధికారులు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి పునరంకితమవుతామని, తోటి వారందరిలో సందేశాన్ని విస్తరించడానికి కృషి చేస్తానని సర్దార్ వల్లాభాయి పటేల్ దార్శనికత,చర్యల వల్ల లభ్యమైన దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి తోడ్పాటు అందిస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో నమోదయ్యే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**- సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పని తీరును వివరించిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించేందుకు సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం ద్వారా క్షేత్ర స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ నమోదయ్యే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పని తీరును పాత్రికేయులకు వివరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను నిష్పక్షపాతంగా అమలు చేస్తూ, ప్రతీ ఒక్క అభ్యర్థికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని నోడల్ అధికారిగా నియమించామని, నోడల్ అధికారి జిల్లాలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై క్షేత్ర స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ, వాటిని త్వరితగిన పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. సి విజిల్ యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులను బ్లాక్ 3లో ఉన్న బృందం పరిశీలించి, రిజిస్టర్‌లో నమోదు చేసి, జిపిఎస్ వినియోగిస్తూ నోడల్ అధికారి ద్వారా సమీపంలో ఉన్న ఎన్నికల బృందాలను అలర్ట్ చేసి వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సివిజిల్ యాప్‌పై విస్తృత ప్రచార కల్పించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో నమోదయ్యే ఎన్నికల కేసుల ఎఫ్ఐఆర్ కేసులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సివిజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, పరిష్కరించని ఫిర్యాదులు, జప్తు చేసిన నగదు, బంగారం ఇతర ముఖ్యమైన ఆభరణాల వివరాలు, విడుదల చేసిన నగదు, బంగారం, ఇతర ఆభరణాల వివరాలు ప్రతి రోజూ మీడియాకు అందే విధంగా జిల్లా పౌర సంబంధాల అధికారి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మెరాజ్ మహమూద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి నరహరి, ఈడిఎం కవిత, సంబంధిత అధికారులు, పాత్రికేయులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# మటన్ బిర్యానీ 180...చికెన్ బిర్యానీ 140

**- అభ్యర్థుల ఎన్నికల ఖర్చు ఖరారు - గరిష్టంగా చేయాల్సిన వ్యయం 40 లక్షలు**

**- జాబితా విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి**

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ప్రచార ఖర్చులను ఎన్నికల అధికారులు ఖరారు చేసింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ నేతృత్వంలో కమిటీ దేనికి ఎంత వ్యయం చేయాలో సూచించింది. అభ్యర్థులు గతంలో తమ ఖర్చులను తక్కువగా చూపించే వారు. ఈ సారి ఎన్నికల అధికారులే దరల జాబితాను సిద్ధం చేశారు. దాని ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించనున్నారు. నీళ్ల ప్యాకెట్ నుంచి మొదలుకొని సభలు, సమావేశాలు ఏర్పాటు చేసే హోర్డింగ్స్, బెలూన్స్, ఎల్ఈడి తెరలకు సైతం దరలను నిర్ణయించారు. ఈ సారి ఎన్నికల వ్యయాన్ని కూడ ఈసి పెంచింది. అభ్యర్థి ఖర్చుల వ్యయం గరిష్టంగా 28 లక్షలుండగా దానిని ఈ సారి 40 లక్షలకు పెంచింది. చికెన్ బిర్యానీ 140 రూపాయలు, మటన్ బిర్యానీ 180 రూపాయలుగా దరలను నిర్ణయించారు. క్లాత్ బ్యానర్, గ్రీన్ కార్పెట్, డెకరేషన్ పోల్డింగ్ క్లాత్, లైటింగ్ చార్జీలు, వాలంటీర్‌లకు, ద్విచక్ర వాహనం పెట్రోల్, కప్స్, టిషర్ట్స్ ఇలా ప్రతి వస్తువుకు దరలను నిర్ణయించారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న దరలను దృష్టిలో పెట్టుకుని రూపొందించారు.

# అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి**

**- నామినేషన్ల కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను ప్రణాళిక బద్ధంగా పారదర్శకంగా, పకడ్బందీగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు, చెక్ పోస్టులు, నామినేషన్ల కేంద్రాల వద్ద భద్రత, సంసిద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి అదికారి, సిబ్బంది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబందనలకు అనుగుణంగా బాద్యతయుతంగా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 3 నుంచి అసెంబ్లీ ఎన్నికలకు సంబందించిన నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ ప్రారంబం అవుతుందని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ పటిష్ట భద్రతను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులందరు ఎన్నికల నియమావళికి లోబడి పని చేయాలని, అధికారులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో గల అంశాలపై, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనపై అవగాహన కలిగి ఉండలన్నారు. గత ఎన్నికల సంబందిత నేర చరిత్ర ఉన్నవారు, రౌడి షీటర్లు, ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాలు, మద్యం అక్రమ రవాణా జరుగకుండ చర్యలు చేపట్టాలని పెర్కోన్నారు. జిల్లాకు వచ్చిన కేంద్ర బలగాలతో క్రిటికల్ కేంద్రాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుంచి జిల్లాలో తనిఖిల్లో 43,33,,475 రూపాయల నగదు, 1033.35 లీటర్ల మద్యం, 9 కిలోల 450 గ్రాముల గంజాయి, 1,37,035 రూపాయల విలువ గల ఓటర్లను ప్రలోభ పరిచే వస్తువులను సీజ్ చేయడం జరగిందని ఎస్పీ అఖిల్ మహజన్ వివరించారు. అలాగే జిల్లాలో 281 కేసులలో 785 మందిని బైండోవర్ చేశామని తెలిపారు. సాదారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున చెక్ పోస్టుల వద్ద, జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా జరుగకుండ పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, నాగేంద్రచారి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు జరగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి పమేల సత్పతి**





**కరీంనగర్ ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి తెలిపారు. మంగళవారం చొప్పదండి, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ మెటీరియల్, ర్యాండమైజేషన్ ప్రక్రియ తదితర వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను పరిశీలించారు. పోలింగ్, కౌంటింగ్‌లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ఆర్వోలు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు కళాశాలలో ప్రవేశం, బయటకు వెళ్లేదారి, పార్కింగ్‌లలో సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. ఇంకా ఎమైన అవసరం ఉన్నట్లయితే వాటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డిఓ కే.మహేశ్వర్, తహసిల్దార్ రమేష్, రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం రోజున జిల్లా విద్యాధికారి సిహెచ్, వీఎస్ జనార్ధన్‌రావు ఆకస్మికంగా సందర్శించారు. 3వ, 6వ, 9వ తరగతులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నవంబర్ 3వ తేదీన నిర్వహించే (ఎస్ఈఏఎస్) స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా పాఠశాలలో 6మాక్ టెస్ట్‌లు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులతో విద్యాధికారి ముఖాముఖి పాల్గొని మాక్‌టెస్ట్ పత్రంలోని ప్రశ్నలను అడిగితే విద్యార్థులు సరైన జవాబులు చెప్పడంతో వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంతకు ముందు నిర్వహించిన పరీక్షల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఇంచార్జీ ప్రధానోపా ధ్యాయులు చింతం జ్యోత్స్న, ఉపాధ్యాయులు పి ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గులాబి పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు.నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం నుంచి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని చెప్పారు.పార్టీలో చేరిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గులాజి కండువా కప్పి ఆహ్వానించారు.బిఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి కొప్పుల ఈశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు.